తొలివార్త

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

తెలుగు దిన పత్రిక

www.tolivaartha.com

www.epaper.tolivaartha.com



ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 196 ఆదివారం 22 - 11 - 2026 వెల : 4/- పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial

ప్రతి కుటుంబానికి
ఒకరికే ఇందిరమ్మ జీవిత బీమా

- వయోపరిమితి 18--59 ఏళ్లు
- 18 నుంచి 59 ఏళ్లలోపు వారికే అర్హత
- 1967 నవంబర్ 19 నుంచి 2008 నవంబర్ 18 మధ్య జన్మించిన వారు అర్హులు
- ఆధార్ కార్డులోని పుట్టిన తేదీ ఆధారంగా వయస్సు నిర్ధారణ
- పుట్టిన సంవత్సరం మాత్రమే ఉంటే జూలై 1వ తేదీని ప్రామాణికంగా తీసుకోనున్న అధికారులు
- బీమా కవరేజ్ ప్రారంభమైన తేదీ నుంచి ఏడాది పాటు జీవిత బీమా రక్షణ



తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 21 :

తెలంగాణ ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకానికి సంబంధించి అధికారులు తాజాగా కీలక మార్గదర్శకాలను వెల్లడించారు. కుటుంబాలకు జీవిత బీమా రక్షణ కల్పించే ఈ పథకంలో ఎవరు అర్హులు? వయోపరిమితి ఎంత? దరఖాస్తుకు ఏ నిబంధనలు వర్తిస్తాయి? అనే వివరాలను స్పష్టం చేశారు. ఇందిరమ్మ జీవిత బీమా పథకం కింద ప్రతి కుటుంబం నుంచి ఒక్కరు మాత్రమే నమోదు చేసుకోవడానికి అర్హులు. ముఖ్యంగా కుటుంబ పెద్దకు ఈ పథకంలో ప్రాధాన్యత ఇవ్వనున్నారు. దరఖాస్తుదారుల వయస్సు తప్పనిసరిగా 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలి. అధికారులు వెల్లడించిన మార్గదర్శకాల ప్రకారం.. 1967 నవంబర్ 19 నుంచి 2008 నవంబర్ 18 మధ్య జన్మించిన వారు ఈ పథకానికి అర్హులుగా పేర్కొన్నారు. కాబట్టి దరఖాస్తు చేసుకునే ముందు తమ వయస్సు నిర్దేశిత పరిమితిలో ఉందో లేదో పరిశీలించుకోవాలి. లబ్ధిదారుల వయస్సును నిర్ధారించేందుకు ప్రభుత్వం ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకోనుంది. ఒకవేళ ఆధార్ కార్డులో పూర్తి పుట్టిన తేదీ లేకుండా కేవలం - మిగతా 2 లో



కొత్త పింఛన్లపై సీఎం రేవంత్‌కు కౌశిక్ రెడ్డి రాజీనామా సవాల్

- హుజూరాబాద్‌లో కొత్త పింఛన్లు ఇవ్వలేదని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శ
- ఒక్క కొత్త పింఛను మంజూరు చేసినట్లు తేలితే రాజీనామా చేస్తానని సవాల్
- నియోజకవర్గంలో 1,029 పింఛన్లను రద్దు చేశారని ఆరోపణ

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 21 :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క కొత్త - మిగతా 2 లో

పార్టీ లైన్ దాటితే
చర్యలు తప్పవు



- రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యలపై మహేశ్ గౌడ్ స్పందన
- పార్టీలో ప్రజాస్వామ్యం కొంచెం ఎక్కువైందంటూ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్య
- ఎమ్మెల్యేల వ్యాఖ్యలను ఏఐసీసీ నిశితంగా పరిశీలిస్తోందని వెల్లడి
- పార్టీ లైన్ దాటితే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరిక

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 21 :

రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి సొంత పార్టీపై చేసిన - మిగతా 2 లో

'ఆపరేషన్ సిందూర్' వేళ
పాక్‌కు చైనా రహస్య సాయం

- అమెరికా నివేదికలో బండారం బట్టబయలు!
- భారత్ ఎదుగుదలను అడ్డుకునేందుకే పాక్‌కు చైనా సాయం చేసిందన్న యూఎస్ ప్యానెల్
- ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ యుద్ధ విమానాలకు చైనా సాంకేతిక మద్దతు
- భారత సరిహద్దు మోహరింపుల సమాచారాన్ని పాక్‌కు చేరవేసిన వైనం
- రెండు వైపుల నుంచి ఒకేసారి ముప్పు పొంచి ఉందని కమిషన్ హెచ్చరిక

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 21 :

భారత్ ఎదుగుదలను అణచివేసే కుట్రలో భాగంగానే 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్‌కు చైనా సైనిక సాయం అందించిందని అమెరికా కాంగ్రెస్ కమిషన్ తన తాజా నివేదికలో కుండబద్దలు కొట్టింది. - మిగతా 2 లో




గత 12 ఏళ్లలో 50 కోట్ల మంది
పేదరికం నుంచి బయటపడ్డారు



- సవాళ్లు ఎదుర్కోకుండా నేను బతకలేను
- ఐఐటీ ఖరగ్‌పూర్‌లో పీఎం మోదీ కీలక వ్యాఖ్యలు!
- ఖరగ్‌పూర్ ప్లాటినం జూబ్లీ వేడుకల్లో మాట్లాడిన నరేంద్ర మోదీ
- సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని నిలబడటాన్ని నేర్చుకోవాలని హితవు
- 50 కోట్ల మంది పేదరికం నుంచి విముక్తి పొందారని వెల్లడి

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 21 :

సవాళ్లను ఎదుర్కోకుండా తాను జీవించలేనని, సంకుచిత భావజాలాన్ని వీడినప్పుడే వ్యక్తులతో పాటు దేశం పురోగమిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని పశ్చిమ మిడ్నాపూర్ జిల్లా ఐఐటీ ఖరగ్‌పూర్ ప్లాటినం జూబ్లీ వేడుకల్లో శనివారం - మిగతా 2 లో



అమెరికా - చైనా మధ్య ముదురుతున్న
చిప్ వార్!

- ఐదు దేశాలకు ఏఐ చిప్‌ల ఎగుమతులపై అమెరికా ఆంక్షలు కఠినతరం
- మలేషియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా, సింగపూర్, బ్రెజిల్‌పై కొత్త నిబంధనలు
- విదేశీ డేటా సెంటర్ల ద్వారా చైనా కంపెనీలకు చిప్‌ల సరఫరాపై అమెరికా ఆందోళన
- ఎన్విడియాపై పెరుగుతున్న నియంత్రణ ఒత్తిడి.. 11.5 శాతం పడిపోయిన షేర్లు

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 21 :

అమెరికా, చైనాల మధ్య చిప్ వార్ మొదలైంది. ఇటీవల ఎన్విడియా కంపెనీకి చెందిన ఏఐ చిప్స్ అక్రమ మార్గాల ద్వారా చైనాకు ఎగుమతి - మిగతా 2 లో

కొత్త ఎయిర్‌లైన్స్‌కు
భోగాపురం కేంద్రస్థానం కావాలి




- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు
- కుప్పం, పలాస ఎయిర్‌పోర్టులకు భూసేకరణ జరుగుతోందన్న రామ్మోహన్ నాయుడు
- భోగాపురంపై కేంద్ర పౌర విమానయాన శాఖ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని వెల్లడి
- సీఐఐ సమ్మిట్‌తో ఏపీ బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తం చేశామన్న కేంద్ర మంత్రి

తొలివార్త,అమరావతి, నవంబర్ 21 :

కొత్తగా వచ్చే విమానయాన సంస్థలకు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రధాన స్థావరంగా (బేస్) మారాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. దేశవ్యాప్తంగా విమానయాన రంగాన్ని విస్తరించే క్రమంలో మరిన్ని కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు కేంద్రం - మిగతా 2 లో

మూడు రోజులు
బ్యాంకులు బంద్

- నవంబర్ చివరి వారంలో బ్యాంకులకు పలు సెలవులు
- గురునానక్ జయంతి సందర్భంగా పలు నగరాల్లో బ్యాంకులు బంద్
- హైదరాబాద్‌లోనూ మంగళవారం బ్యాంకులకు సెలవు
- నవంబర్ 28న నాలుగో శనివారం కావడంతో దేశవ్యాప్తంగా సెలవు
- సెలవు రోజుల్లో ఆన్‌లైన్, ఏటీఎం సేవలు యథాతథం



ప్రజా తీర్పుతో
మాలో బాధ్యత పెరిగింది

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఎన్నిక ఏదైనా విజయం కూటమిదే
- కార్యకర్తే అధినేత, పార్టీకి అసలైన బలమని చంద్రబాబు స్పష్టం చేశారు
- స్థానిక ఎన్నికల్లో కూటమి నేతలంతా గెలుపే లక్ష్యంగా పనిచేశారని భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు
- ఎన్నిక ఏదైనా విజయం కూటమిదే
- మున్సిపల్ ఎన్నికల్లో 94 శాతం స్ట్రైక్ రేట్



తొలివార్త,అమరావతి, నవంబర్ 21 :

స్థానిక ఎన్నికల్లో కూటమిని గెలిపించిన ప్రజలందరికీ సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత పరిషత్ ఎన్నికల్లో ప్రజలు అద్భుత ఫలితాలు ఇచ్చారని పేర్కొన్నారు. రెండున్నరేళ్ల పాలనకు ప్రజలిచ్చిన తీర్పుగా దీనిని భావిస్తున్నామన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. కార్యకర్తే అధినేత, వారే పార్టీకి అసలైన బలమని చంద్రబాబు స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో కూటమి నేతలంతా గెలుపే లక్ష్యంగా పనిచేశారని, భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఈసారి అభ్యర్థులకు టికెట్లు కేటాయించామని తెలిపారు. కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కొత్తవారికి అవకాశమిచ్చామని చెప్పారు. అభ్యర్థుల ఎంపికలో విద్యార్హతలు, ప్రవర్తన, పార్టీ పట్ల అంకితభావం, విధేయతకు ప్రాధాన్యమిచ్చామన్నారు. బీసీలు మొదటి నుంచీ తెలుగుదేశం పార్టీకి - మిగతా 2 లో

డెడ్ స్టోరేజీకి చేరువలో
శ్రీశైలం రిజర్వాయర్

- తాగునీటికే ప్రాధాన్యమిస్తున్న ఏపీ
- శ్రీశైలం జలాశయంలో డెడ్ స్టోరేజీకి చేరువగా పడిపోయిన నీటి నిల్వలు
- వర్షాభావ పరిస్థితులతో రాయలసీమలో ఎండిపోతున్న పంటలు
- శ్రీశైలం మిగులు జలాలను తాగునీటికే పరిమితం చేయాలని ఏపీ నిర్ణయం
- హంద్రీ-నీవా ద్వారా ఒక్క తడికైనా నీరివ్వాలని కోరుతున్న రైతులు
- కృష్ణా డెల్టా కోసం నాగార్జున సాగర్ నుంచి 11 టీఎంసీలు కోరిన ఏపీ



తొలివార్త,అమరావతి, నవంబర్ 21 :

ఆంధ్రప్రదేశ్‌లో ఒకవైపు కోస్తా జిల్లాలను తుపాన్లు అతలాకుతలం చేస్తుంటే, మరోవైపు రాయలసీమలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాలు లేక పంటలు ఎండిపోయే దశకు చేరుకోగా, శ్రీశైలం - మిగతా 2 లో

సంపాదకీయం

మనీలా సందేశం



రెండేళ్ళ తరువాత క్వాడ్ సమావేశం జరగడమే ఓ విశేషమైతే, దీనికితోడు, అమెరికా అధ్యక్షుడే స్వయంగా హాజరైనారు కనుక, మీడియాకు అది గొప్ప వేదుక అయింది. క్వాడ్ సభ్యదేశం కాని ఫిలిప్పీన్స్‌లో ఈ సదస్సు జరగడం మరో విశేషం. రాజధాని మనీలాలో 'ఆసియాన్' సభ్యత్వ దేశాల నేతలంతా 'కలసికట్టుగా మన భవితను నిర్దేశించుకుందాం' అంటూ ప్రాంతీయ శాంతి, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, భద్రత ఇత్యాది అంశాలమీద చర్చలు చేశారు. భారత ప్రధాని నరేంద్రమోదీ 23వ భారత్--ఆసియాన్ సదస్సులో పాల్గొని మిగతా దేశాలతో వాణిజ్యం, దీర్ఘకాలిక సంబంధాల మీద మాట్లాడారు. 'ఆసియాన్' ఆఖర్లో మనీలా వచ్చిన అమెరికా అధ్యక్షుడు, మరికొందరు నేతలు ఎలాగూ ఎపెక్ సదస్సుకోసం చైనా వెళ్ళవలసి ఉన్నది కనుక 'క్వాడ్' కూడా ఇక్కడే జరిగిందని చెబుతున్నారు. అయితే, ప్రయాణసౌలభ్యం కాక, మనీలాలో కొన్ని హెచ్చరికల తరువాతే చైనాలో అడుగుపెట్టాలని ట్రంప్ నిర్ణయించుకోవడంతో క్వాడ్ సదస్సు ఏర్పాటు కాస్తంత హడావుడిగా జరిగిందని కొందరు అంటారు.దాదాపు దశాబ్దంపాటు నిద్రావస్థలో ఉన్న క్వాడ్‌ను 2017 నవంబరులో మనీలాలో జరిగిన ఆసియాన్ సదస్సు సందర్భంగానే ఈ నాలుగు దేశాలు పునరుద్ధరించాయి. మళ్ళీ తొమ్మిదేళ్ళకు అక్కడే అత్యున్నతస్థాయి నాయకుల సదస్సు జరగడం నిజానికి విశేషమే. ఆసియాన్ దేశాలను క్వాడ్ పట్టించుకోవడం లేదన్న విమర్శలను తిప్పికొట్టడానికి కూడా పక్కపక్కనే రెండు సదస్సులు జరగడం ఉపకరిస్తుంది. సముద్రంలో చైనా వీరంగాలను ఫిలిప్పీన్స్ నేరుగా భరిస్తోంది కనుక, క్వాడ్ భాగస్వామి కాకున్నా అక్కడ ఈ సదస్సు జరిపి, ఫిలిప్పీన్స్ సార్వభౌమత్వ పరిరక్షణకు తామంతా కట్టుబడివున్నామని, ఇండో--పసిఫిక్ ప్రాంతంలో అంతర్జాతీయ సముద్రజలాల్లో చైనా దూకుడును ఎంతమాత్రం ఉపేక్షించబోమని క్వాడ్ చాటిచెప్పింది. చైనాతో సయోధ్యకు అమెరికా తహతహలాడుతున్నది కనుక, ఆ సాన్నిహిత్యంమీద క్వాడ్ భవిష్యత్తు ఆధారపడి వుంటుందన్నది నిజం. చైనా, రష్యా అధినేతలతో అత్యున్నత స్థాయి భేటీకి ముందు ట్రంప్ మనీలాలో క్వాడ్ మీద ఎంతో అభిమానాన్ని ప్రకటించారు. క్వాడ్ పుట్టుకే చైనా లక్ష్యంగా జరిగింది కనుక, శత్రువుతో బేరాలు ఆడుకోవడానికి ఈ వేదికను వాడుకోవడంలో ఆశ్చర్యమేమీ లేదు. పైగా, మధ్యంతర ఎన్నికల్లో ఎదురుదెబ్బలు తిన్న ఆయనకు ప్రపంచపటంమీద తాను చక్రం తిప్పుతున్నానని చెప్పుకోవచ్చు. మలివిడత అధికారంలోకి వచ్చిన తరువాత చైనాతో అవసరాల రీత్యా క్వాడ్ మీద ట్రంప్ అంతగా దృష్టిపెట్టలేదు కానీ, 2007లో పుట్టి, ఆ తరువాత జపాన్, ఆస్ట్రేలియా రాజకీయ పరిణామాల కారణంగా నిస్తేజంగా మారిన క్వాడ్‌ను 2017లో పునరుద్ధరించింది ఆయనే. అన్ని రంగాల్లోనూ అన్ని విధాలా ఎదిగిపోతున్న చైనాకు సంకెళ్ళు వేయడానికి ఏర్పడినప్పటికీ, దానికి వ్యతిరేకంగా గట్టిగా మాట్లాడటం కంటే, పరోక్షంగా చురకలంటించడానికే క్వాడ్ పరిమితమైంది.సముద్ర నిఘావ్యవస్థ, ఉమ్మడి సైనికవిన్యాసాలు, కేబుల్ కనెక్టివిటీ, సైబర్ సెక్యూరిటీ భాగస్వామ్యం ఇత్యాది అనేక సరికొత్త అశయాలు క్వాడ్ దేశాధినేతలు ప్రకటించారు. ఈ ప్రాంతంలో చైనా దూకుడును, దాని ఏకపక్ష ఎగుమతి ఆంక్షలను పరోక్షంగా విమర్శిస్తూ, సురక్షితమైన రవాణా కారిడార్ల కోసం కలిసి పనిచేయాలని, కీలకమైన సరఫరా వ్యవస్థలను సురక్షితంగా మార్చుకోవాలని క్వాడ్ సంకల్పించింది. కృత్రిమ మేధకు సూపర్ ఇంటలిజెన్స్ అని ఇటీవలే నామకరణం చేసిన ట్రంప్ దానిలో పెట్టుబడులు, విస్తరణతో క్వాడ్ బలోపేతం కాబోతోందన్నారు. పారిశ్రామిక విప్లవం కంటే గొప్ప మార్పును ఏఐ తెస్తుందని, క్వాడ్ సభ్యదేశాలన్నీ దానితో ప్రయోజనం పొందుతాయని, భద్రతభయాలకు ఇక తావులేదన్నారు. వచ్చే ఏడాది క్వాడ్ దేశాల వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులతో సమావేశం నిర్వహించి, వాణిజ్యసంబంధాలను మరింత బలోపేతం చేయబోతున్నట్టు, అలాగే, విస్తృతస్థాయిలో ఉమ్మడి సైనిక విన్యాసాలు నిర్వహించబోతున్నట్టు ప్రకటించారు. మరిన్ని కొత్త నిర్ణయాలు కూడా అప్పుడు జరుగుతాయట. క్వాడ్ శిఖరాగ్ర సమావేశం ఉమ్మడి ప్రకటన కూడా దాని భవిష్యత్ సహకారం, చైనామీద ఏమాత్రం ఆధారపడే అవసరంలేని వ్యవస్థల ఏర్పాటు విషయంలోనూ ఎంతో నమ్మకాన్ని పెంచేట్టుగానే ఉంది. అయితే, చైనా అధ్యక్షుడిని ఆలింగనం చేసుకోవడానికి వెడుతూ మధ్యలో మనీలాలో కాలూనిన అమెరికా అధ్యక్షుడు రేపటిరోజుల్లోనూ క్వాడ్ పట్ల ఇంతే పట్టుదలగా ఉంటారా?

డెడ్ స్టోరేజీకి చేరువలో శ్రీశైలం రిజర్వాయర్

మొదటిపేజీ తరువాయి - ప్రాజెక్టులో నీటిమట్టం అడుగంటడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.ఎగువ కృష్ణా పరీవాహక ప్రాంతం నుంచి వరద రాక తగ్గడంతో, శ్రీశైలంలో ఉన్న నీటిని కేవలం తాగునీటి అవసరాలకే కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ జలవిద్యుత్ ఉత్పత్తి కోసం నీటిని వినియోగించడంతో శ్రీశైలంలో నిల్వలు వేగంగా పడిపోయాయి. నవంబర్ 20 నాటికి మొత్తం 215.80 టీఎంసీల సామర్థ్యం ఉన్న శ్రీశైలంలో కేవలం 46.82 టీఎంసీల నీరు మాత్రమే మిగిలి ఉంది. మరో 8 టీఎంసీలు తగ్గితే జలాశయం 38 టీఎంసీల డెడ్ స్టోరేజీ స్థాయికి పడిపోతుంది. డిసెంబర్‌లోనూ నీటి వినియోగం కొనసాగితే వేసవిలో తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడుతుందని అధికారులు ఆందోళన చెందుతున్నారు.రాయలసీమలో వర్షాభావంతో మొక్కజొన్న తదితర పంటలు ఎండుతుండటంతో, హంద్రీ-నీవా సుజల స్రవంతి ద్వారా కనీసం ఒక్క తడికైనా నీరు ఇచ్చి పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.మరోవైపు కృష్ణా డెల్టా సాగునీటి అవసరాలు కూడా ఇంకా తీరలేదు. 312 టీఎంసీల సామర్థ్యం గల నాగార్జున సాగర్‌లో ప్రస్తుతం 177.47 టీఎంసీల నీరు ఉంది. దీంతో డెల్టా అవసరాల కోసం నాగార్జున సాగర్ నుంచి పులిచింతలకు 11 టీఎంసీల నీటిని విడుదల చేయాలని ఏపీ జలవనరుల శాఖ ఇండెంట్ ఇచ్చింది. నవంబర్ 23న జరిగే కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) త్రిసభ్య కమిటీ సమావేశంలో ఈ నీటి విడుదలను ప్రధాన ఎజెండాగా చేర్చాలని ఏపీ బోర్డుకు లేఖ రాసింది. తాగునీటి కోసం శ్రీశైలాన్ని రక్షించుకుంటూనే, డెల్టా అవసరాలకు సాగర్ నీటిని వాడుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

కొత్త ఎయిర్‌లైన్స్‌కు భోగాపురం కేంద్రస్థానం కావాలి

మొదటిపేజీ తరువాయి - వద్ద పరిశీలనలో ఉన్నాయని ఆయన వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్‌లో ఎయిర్‌పోర్టుల నెట్‌వర్క్ విస్తరణపై మాట్లాడిన కేంద్రమంత్రి... కుప్పం, పలాస ప్రాంతాల్లో కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి సంబంధించి ప్రస్తుతం భూసేకరణ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోందని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే ఆయా ప్రాంతాల ముఖచిత్రం పూర్తిగా మారిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.విశాఖపట్నంలో జరిగిన పెట్టుబడుల సదస్సుల గురించి ప్రస్తావిస్తూ... వైజాగ్‌కు సీఐఐ సమ్మిట్‌లు కొత్తేమీ కాదని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. చంద్రబాబు ఇప్పుడే కాకుండా, గతంలోనూ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సీఐఐ సమ్మిట్‌తో పాటు అనేక అంతర్జాతీయ సదస్సులను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారని గుర్తుచేశారు. ఆ సదస్సుల ద్వారానే ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తంగా విస్తరించగలిగామని ఆయన పేర్కొన్నారు.ఇటీవల విశాఖలో నిర్వహించిన సీఐఐ సదస్సు దేశంలోనే ఇంతకుముందెన్నడూ జరగని రీతిలో అత్యంత ఘనంగా జరిగిందని, ఇది రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించేందుకు ఎంతగానో దోహదపడుతుందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.

ప్రతి కుటుంబానికి ఒకరికే ఇందిరమ్మ జీవిత బీమా



మొదటిపేజీ తరువాయి - పుట్టిన సంవత్సరం మాత్రమే నమోదై ఉంటే, అటువంటి వారి పుట్టిన తేదీని అదే ఏడాది జూలై 1గా పరిగణించి అర్హతను నిర్ణయిస్తారు.ఈ పథకంలో నమోదు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు బీమా కవరేజీ ప్రారంభమైన తేదీ నుంచి ఏడాది పాటు జీవిత బీమా రక్షణ అందుబాటులో ఉంటుంది. అంటే బీమా ప్రారంభ తేదీ నుంచి పూర్తి 12 నెలల పాటు ఈ రక్షణ వర్తిస్తుంది.పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనుకోని పరిస్థితుల్లో ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. అర్హత కలిగిన కుటుంబాలు వయోపరిమితి, ఆధార్ వివరాలు, ఇతర మార్గదర్శకాలను పరిశీలించి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

ప్రజా తీర్పుతో మాలో బాధ్యత పెరిగింది

మొదటిపేజీ తరువాయి - అండగా నిలిచారని గుర్తుచేశారు. కష్టకాలంలోనూ పార్టీని వీడకుండా వెన్నంటే ఉన్నారని కొనియాడారు. జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో సముచిత స్థానం కల్పించామని చెప్పారు. పల్నాడులో జడ్పీ ఛైర్మన్ అభ్యర్థి ఎంపికలోనూ సామాజిక న్యాయానికి ప్రాధాన్యమిచ్చామని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో జనరల్ స్థానమైనప్పటికీ ఎస్సీ మహిళకు అవకాశం ఇచ్చి జడ్పీ ఛైర్మన్ పదవి కట్టబెట్టామని వివరించారు. ఎన్టీఆర్ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కోట పుల్లమ్మ ఎంటెక్ చదివారని చంద్రబాబు వెల్లడించారు.'ఈవీఎం, బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్, ఎన్నిక ఏదైనా విజయం కూటమిదే. స్థానిక సంస్థల్లో ప్రజా తీర్పుతో మాలో బాధ్యత పెరిగింది. మున్సిపల్ ఎన్నికల్లో 94 శాతం స్ట్రైక్ రేట్ సాధిస్తే, పరిషత్ ఎన్నికల్లో 96.4 శాతం స్ట్రైక్ రేట్ సాధించాం. సార్వత్రిక ఎన్నికలతో పోలిస్తే స్థానిక ఎన్నికల్లో 3.6 శాతం ఓట్లు పెరిగాయి. గొడ్డలి పార్టీ 39.8 నుంచి 6 శాతానికిపైగా ఓట్లు కోల్పోయింది. కూటమి అభ్యర్థుల సీట్ల సర్దుబాటుపై చాలా శ్రద్ధ పెట్టాం. అన్ని అంశాలు పరిగణనలోకి తీసుకుని అభ్యర్థులను ఎంపిక చేశాం. ఎన్నికల కోసం ప్రత్యేకంగా వార్‌రూమ్ ఏర్పాటు చేశాం.జిల్లా పరిషత్ పీఠాలపై మహిళలు, విద్యాధికులు, సామాన్య కార్యకర్తలకు పెద్దపీట వేశామని చంద్రబాబు స్పష్టం చేశారు. 22 జడ్పీ ఛైర్‌పర్సన్ స్థానాల్లో 12 మహిళలకు కేటాయించామని తెలిపారు. వీరిలో 14 మంది గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు ఉన్నారని వెల్లడించారు. 20 జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ స్థానాల్లో 11 మహిళలకు అవకాశం ఇచ్చామన్నారు. వైస్ ఛైర్‌పర్సన్లలో 17 మంది ఉన్నత విద్యావంతులని వివరించారు. సామాన్య కార్యకర్తలను జడ్పీ ఛైర్‌పర్సన్లుగా నియమించామని తెలిపారు. అత్యుత్తమ యువ నాయకత్వం రావాలంటే విద్యాధికులకు ప్రాధాన్యం ఇవ్వాలన్న లక్ష్యంతో అభ్యర్థులను ఎంపిక చేశామన్నారు.బూత్ కమిటీలు, క్లస్టర్లు, జిల్లా నేతలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, సీనియర్ నేతలతో చర్చించిన తర్వాతే అభ్యర్థుల ఎంపికపై ప్రతిపాదనలు చేశామన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఇన్‌ఛార్జులు, నలుగురు సభ్యులతో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేశామని చెప్పారు. మిత్రపక్షాలతో సమన్వయం కోసం ఈ కమిటీలు పనిచేశాయని తెలిపారు.స్థానిక ఎన్నికల ఫలితాలు కొందరు ఎమ్మెల్యేలకు మేలుకొలుపు కావాలని చంద్రబాబు హెచ్చరించారు. ప్రతీ ఫలితాన్ని క్షుణ్ణంగా విశ్లేషించి అందుకు తగ్గట్టుగా నిర్ణయాలు తీసుకుంటామని తేల్చిచెప్పారు. పంచాయతీఎన్నికల్లోనూ కూటమి బలపరిచిన అభ్యర్థులే విజయం సాధించేలా నేతలు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.సార్వత్రిక ఎన్నికలతో పోల్చితే పురపాలిక, పరిషత్ ఎన్నికల్లో కూటమికి ఆదరణ మరింత పెరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వైఎస్సార్సీపీ పరిస్థితి మరింతగా దిగజారుతోందని చెప్పారు. ఈ విజయాలను రెండేళ్ల కూటమి పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పుగా భావిస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు.వైఎస్సార్సీపీ పన్నిన కుట్రలను ఛేదించి, ఆ పార్టీ డ్రామాలను నమ్మకుండా తీర్పునిచ్చిన ప్రజలకు చంద్రబాబు హ్యాట్సాఫ్ చెప్పారు. స్థానిక ఎన్నికల వేళ గొడ్డలి పార్టీ ఎన్నో వినాశాలు చేసిందని ధ్వజమెత్తారు. హింసకు పాల్పడింది వాళ్లే, ఫిర్యాదులు చేసింది వాళ్లేనని విమర్శించారు. ఈ నాటకాలను ప్రజలు విశ్వసించలేదని అందుకే వైఎస్సార్సీపీ ఆటలు సాగలేదని స్పష్టం చేశారు. అంతిమంగా స్థానిక ఎన్నికల్లోనూ ఆ పార్టీకి ప్రజల మద్దతు దక్కలేదన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించే శక్తిని ప్రజలు ఇచ్చారని విశ్వాసం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో తమపై బాధ్యత మరింత పెరిగిందని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కారు ఇప్పుడు మూడు స్థాయిల్లో ట్రిపుల్ ఇంజిన్ సర్కారుగా మారిందని అభివర్ణించారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని, అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.పీసీపీ అధ్యక్షురాలు షర్మిల కుమార్తె వివాహానికి తనను ఆహ్వానిస్తే దాన్నీ రాజకీయం చేస్తున్న వారిని ఏం అనాలని చంద్రబాబు ప్రశ్నించారు. రాజకీయాలు, వ్యక్తిగత సంబంధాలు వేరన్న కనీస ఇంగిత జ్ఞానం కూడా లేదా అని నిలదీశారు. వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు షర్మిలతోపాటు జగన్ పెళ్లికి కూడా తనను ఆహ్వానించారని, తానూ వెళ్లినట్లు గుర్తుందని చంద్రబాబు చెప్పారు. అలాంటిది షర్మిల కుమార్తె పెళ్లికి ఆహ్వానిస్తే అందులో ఏం రాజకీయం కనిపించిందన్నారు. రాజకీయ విభేదాలు ఉన్నా మానవ సంబంధాలను గౌరవించాలన్న కనీస బాధ్యత లేదా? అంటూ జగన్ మీడియా తీరుపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

'ఆపరేషన్ సిందూర్' వేళ పాక్‌కు చైనా రహస్య సాయం

మొదటిపేజీ తరువాయి - సరిహద్దుల్లో సైనిక ఒత్తిడి పెంచడం, పారిశ్రామిక సరఫరాలపై ఆంక్షలు విధించడం ద్వారా భారత్‌ను కట్టడి చేసేందుకు బీజింగ్ ప్రయత్నిస్తోందని అమెరికా-చైనా ఎకనామిక్ అండ్ సెక్యూరిటీ రివ్యూ కమిషన్ వెల్లడించింది. ఆసియాలో చైనాకు ప్రత్యామ్నాయ శక్తిగా భారత్ ఎదుగుతోందని, దీనిని అడ్డుకునేందుకే చైనా బహుముఖ వ్యూహాలను రచిస్తోందని పేర్కొంది.గత ఏడాది పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ మధ్య జరిగిన నాలుగు రోజుల ఘర్షణల్లో చైనా నేరుగా యుద్ధంలోకి దిగకుండానే పాకిస్థాన్‌ను బలోపేతం చేసిందని నివేదిక స్పష్టం చేసింది. పాక్ వాయుసేన ఉపయోగించిన జే-10సీఈ యుద్ధ విమానాల పూర్తి స్థాయి వినియోగానికి తమ ఇంజనీర్లు అక్కడే ఉండి సాంకేతిక సహకారం అందించారని చైనా స్వయంగా అంగీకరించిన విషయాన్ని కమిషన్ ప్రస్తావించింది. భారత్ మోహరింపులకు సంబంధించిన సమాచారాన్ని కూడా చైనా ఎప్పటికప్పుడు పాక్‌కు చేరవేసిందని తెలిపింది. భవిష్యత్‌లో రెండు వైపుల నుంచి ఒకేసారి ముప్పు (టూ-ఫ్రంట్ వార్) ఎదురయ్యే ప్రమాదం దీనివల్ల భారత్‌కు మరింత పెరుగుతోందని హెచ్చరించింది.మరోవైపు భారత్‌పై చైనా ఆర్థిక అస్త్రాన్ని కూడా ప్రయోగిస్తోందని నివేదిక స్పష్టం చేసింది. భారత ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాన్ని దెబ్బతీసేందుకు ముడిసరకుల ఎగుమతులను ఆపడం, తమ ఇంజనీర్లను వెనక్కి పిలిపించడం వంటి చర్యలకు దిగుతోందని తెలిపింది. భారత ఫార్మా, క్లీన్ ఎనర్జీ రంగాలు పుంజుకోకుండా చైనా తక్కువ ధరల వ్యూహాలను, బ్యాటరీ టెక్నాలజీ ఆంక్షలను అమలు చేస్తోందని విశ్లేషించింది. ఈ వ్యూహాలను దీటుగా ఎదుర్కొనేందుకు భారత్ తన రక్షణ రంగాన్ని ఆధునికీకరిస్తూనే దేశీయ తయారీకి పెద్దపీట వేస్తోందని, అమెరికా కూడా భారత్‌తో నిఘా, సముద్ర భద్రత, తయారీ రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించాలని ఈ కమిషన్ పిలుపునిచ్చింది.

గత 12 ఏళ్లలో 50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు

మొదటిపేజీ తరువాయి - ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని నిలబడటాన్ని నేర్చుకోకపోతే అనుకున్న ప్రగతిని ఎప్పటికీ సాధించలేమని యువతకు సూచించారు. దేశ ప్రగతిని అడ్డుకునే అతిపెద్ద అవరోధం మనసులోని పరిమితులేనని, గత కొన్నేళ్లుగా భారత్ ఆ అడ్డంకులను అధిగమించి ఎంతో ముందుకు సాగిందని స్పష్టం చేశారు.ఒకప్పుడు దేశంలో పేదరికాన్ని మార్చలేని శాపంగా భావించే వారని, భారత్ దాని నుంచి ఎప్పటికీ బయటపడలేదన్న అభిప్రాయం ఉండేదని ప్రధాని గుర్తుచేశారు. గతంలో ఎవరూ ఆ సమస్యను పరిష్కరించే సాహసం చేయలేదన్నారు. కానీ తాము అధికారంలోకి వచ్చాక నిరుపేదల ఆత్మగౌరవం కోసం మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రాధాన్యతనిచ్చామని చెప్పారు.ఫలితంగా దేశంలో దాదాపు 50 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చినట్లు ప్రపంచ బ్యాంకు నివేదిక స్వయంగా ధ్రువీకరించిందని తెలిపారు. గత 75 ఏళ్ల కాలంలో భారత్ ఎడ్లబండ్ల స్థాయి నుంచి బుల్లెట్ రైళ్ల దిశగా వేగంగా ఎదిగిందని, ఈ చారిత్రక మార్పులకు ఐఐటీ ఖరగ్‌పూర్ ప్రత్యక్ష సాక్షిగా నిలిచిందని పేర్కొన్నారు.అంతరిక్ష పరిశోధన రంగంలోనూ సరికొత్త మార్పులు తెచ్చామని మోదీ వివరించారు. గతంలో ఇస్రోలోకి ప్రతిభావంతులైన యువత ప్రవేశంపై అనేక ఆంక్షలు ఉండేవని, వాటిని తొలగించి అర్హులైన యువ నిపుణులకు తలుపులు తెరిచామని వెల్లడించారు. అందుకే నేడు భారత అంతరిక్ష విజయాలను ప్రపంచం మొత్తం గుర్తిస్తోందన్నారు.సెమీకండక్టర్ల రంగంలో ఐదు దశాబ్దాల క్రితం అవకాశాన్ని చేజార్చుకున్నప్పటికీ, తాము పట్టుదలతో నాలుగేళ్లలోనే భారీ సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంలో ఐఐటీ ఖరగ్‌పూర్ కీలక పాత్ర పోషించనుందని, విద్యార్థులు 'దేశమే ప్రథమం' అనే నినాదంతో సమస్యల పరిష్కారానికి నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు



మొదటిపేజీ తరువాయి - వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. పార్టీ లైన్ దాటి మాట్లాడే నేతలపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే అంశాన్ని అధిష్ఠానం చూసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, పార్టీ అంతర్గత వ్యవహారాలపై ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు."కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్యం కొంచెం ఎక్కువైంది. పార్టీ లైన్ దాటి మాట్లాడే వారిపై క్రమశిక్షణ చర్యల గురించి ఏఐసీసీ చూసుకుంటుంది. ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి వ్యాఖ్యలను ఏఐసీసీ నిశితంగా పరిశీలిస్తోంది" అని తెలిపారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీ బలంగా ఉందంటూ చేసిన వ్యాఖ్యలు, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రభుత్వ స్థిరత్వం, పనితీరుపై మాట్లాడిన అంశాలు పార్టీలో తీవ్ర చర్చకు దారితీసిన నేపథ్యంలో పీసీసీ చీఫ్ ఈ వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా క్రమశిక్షణ ప్రాధాన్యతను వివరిస్తూ ఆయన గత ఉదంతాన్ని గుర్తుచేశారు. "గతంలో కొండా సురేఖ విషయంలోనూ మొదటిసారే చర్యలు తీసుకోలేదు. పలుమార్లు హెచ్చరించాం. తీరు మారకపోవడంతోనే చర్యలు తీసుకోవాల్సి వచ్చింది. క్రమశిక్షణ ముందు అందరూ సమానమే. దేనికైనా సరైన సమయం ఉంటుంది" అని స్పష్టం చేశారు. పార్టీలో ప్రతి ఒక్కరూ నిబంధనలకు కట్టుబడి ఉండాలని, ఎవరైనా పరిధి దాటి ప్రవర్తిస్తే అధిష్ఠానం తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు.

అమెరికా - చైనా మధ్య ముదురుతున్న చిప్ వార్!



మొదటిపేజీ తరువాయి - అయ్యాయనే వార్తలు వచ్చాయి.ఈ నేపథ్యంలో చైనా కంపెనీలు విదేశీ డేటా సెంటర్ల ద్వారా అమెరికా అధునాతన ఏఐ చిప్‌లను పొందకుండా అడ్డుకునేందుకు అమెరికా కొత్త ఆంక్షల్ని విధించింది. ఇందులో భాగంగా మలేషియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా, సింగపూర్, బ్రెజిల్ దేశాలకు పంపించే ఏఐ చిప్‌లపై ఎగుమతి లైసెన్సింగ్ నిబంధనల్ని మరింత కఠినతరం చేసింది.అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ ఎన్విడియాపై దర్యాప్తు జరుపుతుందనే వార్తల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. దీంతో ఇప్పటికే నియంత్రణపరమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఎన్విడియాపై మరింత ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ వార్తల నేపథ్యంలో నవంబర్ 20న ఎన్విడియా షేర్లు 11.5 శాతం పడిపోయాయి. తాజా ఆంక్షల తర్వాత ఆగ్నేయాసియాలో ఏఐ మౌలిక సదుపాయాల పెట్టుబడులకు ఇబ్బందులు తలెత్తవచ్చు. ఇదే సమయంలో సెమికండక్టర్ రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు చైనా చేస్తున్న ప్రయత్నాలు వేగం కావచ్చని నవంబర్ 19న జెఫరీస్ విడుదల చేసిన 'గ్రీడ్ అండ్ ఫియర్' నివేదిక వెల్లడించింది.అమెరికా ఇప్పటికే చైనా కంపెనీలకు అధునాతన ఏఐ చిప్‌లను నేరుగా కొనుగోలు చేయకుండా ఆంక్షలు విధించింది. అయితే, విదేశీ డేటా సెంటర్లు, క్లౌడ్ సర్వీస్ ద్వారా చైనా సంస్థలు కంప్యూటింగ్ సామర్థ్యాన్ని పొందుతున్నాయనే ఆందోళన ఉంది. 2024లో నిషేధం అమలైనప్పటి నుంచి సుమారు 2,40,000 ఎన్విడియా చిప్‌లు చైనాకు అక్రమ రవాణా జరిగి ఉండొచ్చని జెఫరీస్ అంచనా వేసింది. సింగపూర్‌కు చెందిన మెగా స్పీడ్ సంస్థ, అలీబాబా సహా ఇతర చైనా కస్టమర్లకు సుమారు 86,000 గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లను లీజుకు ఇస్తోందని ఈ నివేదిక ప్రస్తావించింది.అమెరికా టెక్నాలజీపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి చైనా తన దేశీయ సెమీకండక్టర్ పరిశ్రమను బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తోంది. చిప్ డిజైన్, తయారీ, పరికరాలు, ముడి పదార్థాల రంగాల్లో స్వదేశీ సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకుంటోంది.

మూడు రోజులు బ్యాంకులు బంద్



మొదటిపేజీ తరువాయి - బ్యాంకు ఖాతాదారులకు ముఖ్య గమనిక. వచ్చే వారం (నవంబర్ 22 నుంచి 28 వరకు) బ్యాంకులకు పలు సెలవులు ఉన్నాయి. ముఖ్యమైన పనుల కోసం బ్యాంకులకు వెళ్లాలనుకునే వారు ఈ సెలవుల జాబితాను ముందుగా చూసుకోవడం మంచిది. లేదంటే అనవసరంగా ఇబ్బంది పడాల్సి వస్తుంది. గురునానక్ జయంతి, నాలుగో శనివారం వంటి కారణాలతో దేశంలోని అనేక ప్రాంతాల్లో బ్యాంకులు మూతపడనున్నాయి.

సెలవుల వివరాలు:

నవంబర్ 23 (సోమవారం): సెంగ్ కుట్ స్నెమ్ సందర్భంగా కేవలం షిల్లాంగ్‌లో మాత్రమే బ్యాంకులకు సెలవు ప్రకటించారు.

నవంబర్ 24 (మంగళవారం): గురునానక్ జయంతి, కార్తీక పౌర్ణమి సందర్భంగా హైదరాబాద్, న్యూఢిల్లీ, ముంబై, కోల్‌కతా, భోపాల్, చండీగఢ్, జైపూర్, కాన్పూర్, లక్నో సహా పలు ప్రధాన నగరాల్లో బ్యాంకులు పనిచేయవు.

నవంబర్ 27 (శుక్రవారం):కనకదాస జయంతి సందర్భంగా బెంగళూరులో బ్యాంకులకు సెలవు. ఇక నవంబర్ 28వ తేదీ నెలలో నాలుగో శనివారం కావడంతో దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకులకు సెలవు ఉంటుంది.బ్యాంకు శాఖలు మూసి ఉన్నప్పటికీ, ఖాతాదారులు ఆన్‌లైన్ సేవలను యథావిధిగా వినియోగించుకోవచ్చు. యూపీఐ, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఏటీఎం సేవలు 24 గంటలూ అందుబాటులో ఉంటాయి. ప్రాం

తుర్రం వారిగూడెం పంచాయతీ భవన

నిర్మాణంలో అధికారుల తీవ్ర నిర్లక్ష్యం

సర్పంచ్ కుంజా జాన్ ఉపసర్పంచ్ హర్ష నాయక్





భద్రాద్రి జిల్లా నవంబర్ 21(తొలి వార్త) అశ్వాపురం మండల పరిధిలోని తుర్రం వారిగూడెం గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనుల విషయంలో అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంజా జాన్ ఉపసర్పంచ్ ధరావత్ హర్ష నాయక్, వారు ఇరువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నిసార్లు ఐటీడీఏ పీవో కి, ఏఈ డీఈ అధికారులకు విన్నవించినా అభివృద్ధికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని, గ్రామ పంచాయతీకి సహకరించకుండా పనులను అలాగే నిలిపివేయడం తీవ్ర అన్యాయమని వారు ఖండించారు.పనులు చేయని కాంట్రాక్టర్‌ను తొలగించి, పనులు చేపట్టడానికి సిద్ధంగా ఉన్న వేరే కాంట్రాక్టర్‌కు అప్పగిస్తూ గ్రామ పంచాయతీ తీర్మానం చేసినా ఫైళ్లను ఫార్వర్డ్ చేయకుండా అలాగే ఉంచడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అని, సర్పంచ్ ఉప సర్పంచ్ల మండిపడ్డారు. కొత్త కాంట్రాక్టర్ పని ప్రారంభించేందుకు అవసరమైన తీర్మాన ఫైళ్లను ముందుకు పంపకుండా అడ్డుకోవడం వల్ల పనులు ఎక్కడికక్కడ,ఆగిపోతున్నాయని స్పష్టం చేశారు. ఈ పంచాయతీ కార్యాలయ సమస్యను ఐటీడీఏ పీవో కి, ఇతర అధికారులకు పలుమార్లు చెప్పినా క్షేత్రస్థాయిలో మాత్రం ఎంత అభివృద్ధి చేసినా శూన్యంగానే కనిపిస్తోందని,విమర్శించారు.అధికార పార్టీ పాలనలోనూ గ్రామంలో అభివృద్ధి శూన్యంగా ఉండటం శోచనీయమని వారు ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, పెండింగ్ ఫైళ్లను ఫార్వర్డ్ చేసి, సిద్ధంగా ఉన్న కాంట్రాక్టర్‌తో తక్షణం పనులు ప్రారంభించి, తుర్రం వారిగూడెం పంచాయతీ భవనాన్ని త్వరగా పూర్తి చేసి ప్రజలకు అప్పగించాలని సర్పంచ్ కుంజా జాన్ ఉపసర్పంచ్ ధరావత్ హర్ష నాయక్ వారు ఇరువురు డిమాండ్ చేశారు.

ప్రతి దుకాణం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

నేరాల నియంత్రణకు భాగస్వాములు కావాలి

సీఐ సిహెచ్ ఎల్లయ్య





అశ్వాపురం నవంబర్ 21 (తొలి వార్త) కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా శుక్రవారం మొండికుంట గ్రామంలో వ్యాపారస్తులు, గ్రామ ప్రజలతో అశ్వాపురం సీఐ సీహెచ్. ఎల్లయ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ,ఎల్లయ్య మాట్లాడుతూ గ్రామ భద్రత, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో కీలకమని, ప్రతి వ్యాపారస్తుడు తమ దుకాణం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఐఅశ్వాపురం సిఐ సిహెచ్ ఎల్లయ్య సూచనలు గ్రామ భద్రత, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో కీలకం. ప్రతి వ్యాపారస్తుడు తమ దుకాణం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.సీసీ కెమెరాల ద్వారా 24 గంటల పాటు నిఘా ఉంచి నేరాలను నియంత్రించవచ్చు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు నిందితులను త్వరగా గుర్తించే,అవకాశం, ఉంటుంది. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.యువత ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలి. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. గుర్తు తెలియని లింకులను ఓపెన్ చేయకూడదు.గ్రామ భద్రత పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రజలు కూడా భాగస్వాములై సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో,పోలీస్ సిబ్బంది మరియు మొండికుంట, గ్రామ వ్యాపారస్తులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

రత్తమ్మ దశదిన కర్మలలో

చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన

కాంగ్రెస్ నేత ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య





భద్రాద్రి జిల్లా నవంబర్ 21(తొలి వార్త) పినపాక మండలం తోగ్గుడెం గ్రామంలో చిట్టిమల్ల సతీష్ చారి మాతృమూర్తి చిట్టిమల్ల రత్తమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ఈ సందర్భంగా రత్తమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, టీపీసీసీ మెంబర్ చందా సంతోష్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి,తుళ్లూరి బ్రహ్మయ్య తెలియజేశారు.మాతృమూర్తిని కోల్పోవడం తీరని లోటని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి తిరుపతయ్య కె.వి. రావు జర్పుల జగన్, మధు గొడిశాల రామనాథం తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాలు మండల స్థాయి టాలెంట్ టెస్ట్





సూర్యాపేట (నేరేడుచర్ల)నవంబర్ 21(తొలి వార్త) ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉన్నత పాఠశాలలకు నిర్వహించిన పోటీల్లో ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిర్శించర్ల ప్రథమ,పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల ద్వితీయ స్థానాల్లో నిలవగా ప్రైవేట్ పాఠశాలల్లో శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల నేరేడుచర్ల ప్రథమ,పినాకిల్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల ద్వితీయ బహుమతులు సాధించారు రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాలల్లో బీసీ గురుకుల బాలురు రామాపురం ప్రథమ,బీసీ గురుకుల బాలికలు ద్వితీయ స్థానాలు సాధించారు అనంతరం జిల్లా ఆంగ్ల ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి ఆంగ్ల భాషా ప్రావీణ్య పోటీల్లో పెంచికల్ దీన్నే పాఠశాల నుండి పూజిత,శ్రీజ,నాగశ్రీలు,పీఎంశ్రీ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నుండి అక్షర దీపిక,భవ్యశ్రీ లు సోమవారం ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రజ్ఞలు బహుమతులు గెలుపొందారు వీరికి నేరేడుచర్ల లయన్స్ క్లబ్ సౌజన్యంతో బహుమతులు,ప్రశంసా పత్రాలను ప్రధానోపాధ్యాయులు బట్టు మధు నేతృత్వంలో అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విద్యార్థులకు చెకుముకి సైన్స్ సంబరాలు,టాలెంట్ టెస్ట్ పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో విజ్ఞానశాస్త్రము,సాంకేతిక అంశాల్లో ఆసక్తితో పాటు,శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం అభినందనీయమని,జిల్లా ఆంగ్ల ఫోరం నేతృత్వంలో విద్యార్థులు ఆంగ్ల భాష పై పట్టు సాధించేందుకు ఆంగ్ల భాషా ప్రావీణ్య పోటీలు నిర్వహించడం ప్రశంసించదగినది అని అన్నారు కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి సీనియర్ సభ్యులు గుండా సత్యనారాయణ,కొప్పు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు ఎం సైదులు ఆర్ మానస ఎం భానుమతి ఎన్ విజయ్ రామానుజం,ఎన్ వెంకటేశ్వర్లు నారాయణమ్మ సైదయ్య జానకిరాములు శౌరి నరసింహారావు రషీద్ ఖాన్ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

తిరుమలలో భక్తులకు కల్పిస్తున్న వసతులను భద్రాచలం శ్రీ రాములోరి ఆలయంలో కూడా కల్పించాలి

టి ఆర్ ఎస్ డి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి

భద్రాద్రి జిల్లా నవంబర్ 21 (తొలి వార్త) తిరుమల తిరుపతిలో భక్తులకు వసతి సౌకర్యాలు బ్రహ్మాండంగా ఉన్నాయని అదేవిధంగా భద్రాచలంలో కూడా భక్తులకు వసతి సౌకర్యాలపై దృష్టి సారించాల్సిన బాధ్యత జిల్లా మంత్రులపై ఉందని భద్రాద్రి ప్రాంత పరిరక్షణ అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు కల్పిస్తున్న వసతి తదితర సౌకర్యాలతో పోలిస్తే భద్రాచలం శ్రీ.సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం చాలా వెనుకబడి ఉందని ఇది అత్యంత బాధాకరమని డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి విచారణ వ్యక్తం చేశారు. తిరుమలలో భక్తులకు వసతి సౌకర్యం కల్పించడంతోపాటు క్యూ లైన్ లలో భక్తులు కూర్చోవడానికి బల్లలు, భక్తి భావాన్ని పెంపొందించేందుకు అనేక ఆధ్యాత్మిక ప్రబోధాలను వీక్షించడానికి టీవీలు ఏర్పాటు చేసి, ప్రసాదం పాలు బిస్కెట్స్ తదితర ఆహార పదార్థాలను అందించడం, ఎక్కడికక్కడ మరుగుదొడ్ల సౌకర్యం కల్పించడం కాకుండా తిరుమల వీధులలో కూడా పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం, ప్రతి 100 గజాలకు ఒక దగ్గర చెత్త బాక్సులను ఏర్పాటు చేసి వ్యర్థ పదార్థాలను అందులో వేయించడం, నిరంతరం శానిటేషన్ సిబ్బంది రోడ్లను నిరంతరం పరిశుభ్రంగా ఉంచడం చాలా అభినందనీయమని, ఇదే విధంగా తిరుమలలో అమలు చేస్తున్న వసతి తదితరములను భద్రాచలంలో కూడా అమలు చేయాలని, ఆ దిశగా స్థానిక శాసనసభ్యులు మరియు జిల్లా మంత్రులు కృషి చేయాలని డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంత్రి,తుమ్మల నాగేశ్వరరావు కృషితో పట్టణంలో అనేకమంది నివాస గృహాలు మరియు వ్యాపార సముదాయాలు నిర్మించుకొని,గ్రామపంచాయతీకి వచ్చే ఇంటి పన్నుల ద్వారా పట్టణం చాలావరకు అభివృద్ధి చెందిందని, ప్రస్తుత శాసనసభ్యుడు ముగ్గురు మంత్రులు భద్రాద్రి



సౌకర్యాలకి కనీసం మరో రెండు వేల కోట్లు వెచ్చించి భక్తులకు సౌకర్యాలు కల్పించే దిశగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు సమిష్టిగా కలిసి కృషి చేయాలని, స్థానిక ప్రముఖులను స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కూడిన సమావేశం ఏర్పాటు చేసి వారిని కూడా భద్రాద్రి పట్టణ మరియు శ్రీ.సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన అభివృద్ధిలో భాగస్వాములను చేయాలని, అలిపిరిని మరిపించే ప్రవేశద్వారాన్ని బ్రిడ్జి పాయింటులో నిర్మించాలని, తిరుమల కూడా మారు మరో గుర్తున్న శ్రీరామచంద్ర స్వామి వారి నామస్మరణ భక్తి గేయాలను భద్రాచల పట్టణం మొత్తం కూడా శ్రీరామనామ స్మరణ తో ప్రతిరోజు పట్టణం అంతా మారుమోగాలని, భక్తి పారవశ్యాన్ని పెంపొందించాలని డా.భూసిరెడ్డి శంకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.రాబోయే పుష్కరాలకు పైన పేర్కొన్న వసతులన్నీ నిర్మింపజేయాలని భక్తులకు వసతి సౌకర్యాలు నిర్మించడంలో ప్రభుత్వం వద్ద నిధులు లేకపోతే భద్రాచలంలోని ప్రైవేటు వ్యక్తులను ప్రోత్సహించి వసతి సముదాయాల నిర్మాణానికి స్థానిక శాసనసభ్యుడు మరియు జిల్లా మంత్రులు కృషి చేయాలి తప్ప, 1/70 బూచిగా చూపిస్తూ వసతి సౌకర్యాల సముదాయాల నిర్మాణాలను అడ్డుకోకుండా, భద్రాద్రి కి వచ్చే లక్షల మంది భక్తులకు సరైన వసతి సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా లక్ష్యంగా స్థానిక శాసనసభ్యుడు మరియు జిల్లా మంత్రులు కృషి చేయాలని గతంలో కూడా ప్రభుత్వాలు ఏవి అధికారంలో ఉన్నప్పటికీ భద్రాచలంలో జరిగిన నిర్మాణాలను అడ్డుకోలేదని అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చి, కట్టడాలను కొనసాగించడం వలన భద్రాచలం నేడు ఈ మాత్రం అభివృద్ధి చెందిందని, భద్రాద్రి అభివృద్ధి ని కోరుకునే ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా పాత్రికేయులు కానీ ఇతర కుల సంఘాలు కానీ పార్టీలు కానీ భద్రాద్రి అభివృద్ధి కోసం కృషి చేయాలి తప్ప అభివృద్ధి నిరోధక వార్తలు రాసి భద్రాద్రి వైభవాన్ని అడ్డుకోవద్దని డాక్టర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

గిరిజనుల సంక్షేమం పోడు భూముల సమస్యలపై సమగ్ర సమీక్ష సమావేశం లో పాల్గొన్న

ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి జిల్లా నవంబర్ 21(తొలి వార్త) తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే,ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన, తెలంగాణ శాసనసభలోని ఎస్టీ సంక్షేమ కమిటీ సమావేశం నిర్వహించారు. శనివారం శాసనసభ భవనంలోని మీటింగ్ హాల్ నంబర్--1లో జరిగిన ఈ సమావేశంలో అటవీ శాఖ, రెవెన్యూ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి పి సి బి, లకు సంబంధించిన పలు అంశాలపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు, ఉద్యోగుల పదోన్నతుల్లో గిరిజనులకు కల్పించిన రిజర్వేషన్ల అమలు తీరుతెన్నులపై కమిటీ ప్రత్యేకంగా చర్చించింది. ముఖ్యంగా ఎస్టీలకు అమలవుతున్న 10 శాతం రిజర్వేషన్లు, రోస్టర్ విధానం, ఉద్యోగ నియామకాలు, పదోన్నతుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ నిబంధనలు సక్రమంగా,అమలవుతున్నాయా లేదా అనే అంశాలను శాఖల వారీగా సమీక్షించారు.అదేవిధంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు సంబంధించిన సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, అటవీ మరియు రెవెన్యూ శాఖలకు సంబంధించిన భూ సమస్యలు, ఇరు శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై చర్చించారు. గిరిజనుల హక్కులకు భంగం కలగకుండా, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాజ్యాంగబద్ధమైన హక్కులు అందేలా సంబంధిత శాఖల పనితీరును కమిటీ పరిశీలించింది.కాలుష్య నియంత్రణ మండలి పిసిబి పరిధిలోని అంశాలతో పాటు అటవీ శాఖ, రెవెన్యూ శాఖల్లో గిరిజన ఉద్యోగుల నియామకాలు, పదోన్నతులు, రిజర్వేషన్ల అమలు



పరిస్థితులను కూడా సమావేశంలో సమీక్షించారు.

సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు

ఈ సమావేశంలో ఎస్టీ సంక్షేమ కమిటీ సభ్యులైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలు:

భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు నేనావత్ బాలు నాయక్ ఎమ్మెల్యే.. డాక్టర్ మురళీ నాయక్ భూక్యా ఎమ్మెల్యే.లిఎమ్మెల్సీలు:లి1. పింగళి శ్రీపాల్ రెడ్డి -- ఎమ్మెల్సీ.2. కేతావత్ శంకర్ నాయక్--ఎమ్మెల్సీ. సమావేశంలో పాల్గొన్న రాష్ట్రస్థాయి,ఉన్నతాధికారులులిరాష్ట్ర ఎస్టీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ ఐఏఎస్, ఎస్టీ సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి బి.ఎం. సంతోష్ ఐఏఎస్, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి మరియు సీసీఎల్ఏ లోకేష్ కుమార్, ఐఏఎస్, తెలంగాణ అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ శర్వానన్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్



కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ లిసునీత భగవత్ తదితర ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. అలాగే కాలుష్య నియంత్రణ మండలి పి సి బి ప్రతినిధులు, ఆయా శాఖలకు చెందిన రాష్ట్రస్థాయి అధికారులు, సంబంధిత విభాగాల అధికారులు హాజరయ్యారు.

అసెంబ్లీ కార్యదర్శి హాజరు

ఈ సమావేశంలో తెలంగాణ శాసనసభ కార్యదర్శి రెండ్ల తిరుపతిలి, డిప్యూటీ సెక్రటరీతో పాటు శాసనసభకు సంబంధించిన ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.గిరిజనుల సంక్షేమం, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అమలు, పోడు భూముల సమస్యలు, అటవీ మరియు రెవెన్యూ శాఖలకు సంబంధించిన అంశాలపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో కమిటీ సమగ్రంగా సమీక్ష నిర్వహించింది.

మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో హనుమత్ వాహన సేవ

రేపు స్వామివారి కల్యాణోత్సవం..

ముఖ్య అతిథులుగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ, నవంబర్ 21 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా వెంకటాపురం గ్రామంలోని శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 6.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాగశాల ద్వారతోరణార్చన, హోమం, హనుమత్ వాహన సేవ, బలిప్రదానం, శాత్తుమొఱ, తీర్థప్రసాద గోష్ఠి తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారిని వివిధ అలంకరణలతో దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల గోవింద నామస్మరణతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, వెంకటాపురం గ్రామ సర్పంచ్ కర్నేకంటి కళమ్మ యాదయ్య, ధర్మకర్తలు తుమ్మల కరుణాకర్ రెడ్డి, దామెర అనంతాచారి, కంబాలపల్లి అండాలు, కొత్త జంగయ్య, రాధారపు రమేష్, మీసాల ముత్యాలు, కేశిరెడ్డి నరేందర్ రెడ్డి, కూర వెంకటేశం, ఎస్. నర్సింహ్మ, బుర్రల కుమార్ గౌడ్, బోడిగే వెంకటేశం, రామన్నపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

రేపు స్వామివారి కల్యాణోత్సవం





బ్రహ్మోత్సవాల్లో అత్యంత వైభవంగా నిర్వహించే స్వామివారి కల్యాణోత్సవాన్ని ఆదివారం నవంబర్ 22న ఉదయం 11 గంటలకు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కల్యాణోత్సవానికి ముఖ్య అతిథులుగా భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరుకానున్నారు. కల్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని వీక్షించి, లక్ష్మీనరసింహస్వామి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి కొత్తపల్లి వెంకటయ్య, చైర్మన్ తుమ్మల శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు.

16వ వార్డులో ఘనంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ప్రారంభం-ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల భరోసా

16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు

చౌటుప్పల్,నవంబర్ 21(తొలివార్త): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం చౌటుప్పల్ పురపాలక సంఘం 16వ వార్డులో ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి 16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు ముఖ్య అతిథిగా హాజరై,లబ్ధిదారులకు బీమా పత్రాలను అందజేసి నమోదు ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు గారు మాట్లాడుతూ.. “ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పేద,మధ్యతరగతి కుటుంబాలకు గొప్ప భరోసా.కుటుంబాన్ని పోషించే యజమానికి దురదృష్టవశాత్తు ఏదైనా జరిగితే ఆ కుటుంబం వీధిన పడకుండా,తెలంగాణ ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తుంది. ఈ డబ్బుతో ఆ కుటుంబం ఇతరులపై ఆధారపడకుండా తమ జీవనాన్ని కొనసాగించడంతో పాటు,పిల్లల చదువులకు కూడా ఎంతో ఉపయోగపడుతుంది” అని తెలిపారు.16వ వార్డులో అర్హులైన ఒక్క కుటుంబం కూడా మిగిలిపోకుండా అందరినీ నమోదు చేయిస్తామని,ఇందుకోసం వార్డులో ప్రత్యేకంగా నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు.18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగి,కుటుంబాన్ని పోషించే యజమానులు ఈ పథకానికి అర్హులని,ఆధార్ కార్డులో ఉన్న వయస్సు ఆధారంగానే అర్హతను పరిగణిస్తారని వివరించారు.నమోదు కోసం ప్రజలు తమ రేషన్ కార్డు,రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులను తీసుకురావాలని,రేషన్ కార్డు లేకపోయినా అర్హులేనని స్పష్టం చేశారు.నమోదు అయిన తర్వాత వచ్చే ఐడీ



నంబర్‌ను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించారు.

ప్రజల్లో ఉత్సాహం:

కార్యక్రమం ప్రారంభం కాగానే వార్డు ప్రజలు,మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ పేర్లను నమోదు చేసుకున్నారు.కౌన్సిలర్ స్వయంగా వారి వద్దకు వెళ్లి బీమా పథకం వివరాలను వివరించడం,దాసు దరఖాస్తులు నింపడంలో సహాయం చేయడం అందరినీ ఆకట్టుకుంది.వార్డులో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు,మహిళలు, యువకులు,మున్సిపల్ సిబ్బంది,లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దరఖాస్తులకు చివరి తేదీ

20 డిసెంబర్ 2026 వరకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు పిలుపునిచ్చారు.

తెల్లం శరత్ మృతికి కారుకులను అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్ కు తరలింపు

భద్రాచలం నవంబర్ 21 (తొలి వార్త) భద్రాచలం పట్టణ కేంద్రంలో శ్రీ సత్య సాయి రెసిడెన్షియల్ లాడ్జిలో గది కావాలని, ముగ్గురు ఆదివాసి యువకులు అడిగినందుకు, శ్రీ సత్య సాయి లాడ్జి యాజమాన్యం దాడికి పాల్పడి, తెల్లం శరత్ అనే వ్యక్తి మృతికి కారణమైన ఇద్దరు నిందితులను భద్రాచలం డి.ఎస్.పి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో సిఐ సట్ల రాజు, హత్య చేసిన నిందితులను అరెస్ట్ చేసి-- రిమాండ్‌కు తరలింపు,గది కావాలని అడిగిన ముగ్గురు యువకులపై దాడికి పాల్పడి, తెల్లం శరత్ మృతికి కారణమైన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు.ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. 16.11.2026వ తేదీన మృతుడు తెల్లం శరత్ బాబు వద్దకు అతని స్నేహితులు మరియు బంధువులైన కుర్సం నాగప్రశాంత్, కీసర కార్తీక్‌లు కలిసేందుకు భద్రాచలం వచ్చారు. వారు రాత్రి బస చేసేందుకు గది కోసం వెతుకుతూ, అదే రోజు రాత్రి సుమారు



10:00 గంటల సమయంలో భద్రాచలం రామాలయం సమీపంలోని సత్యసాయి లాడ్జికి వెళ్లి గది కావాలని అడిగారు. ఈ క్రమంలో శ్రీ సత్య సాయి రెసిడెన్షియల్, లాడ్జి యజమాని ద్వార మణికంఠ మరియు లాడ్జి బాయ్ బర్ల వినయ్‌లు గది కేటాయింపు విషయంలో సదరు ముగ్గురు వ్యక్తులతో వాగ్వాదానికి దిగి, వారిపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో తెల్లం శరత్ తీవ్రంగా గాయపడి, రోడ్డుపై స్పృహ కోల్పోయి పడిపోయాడు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ ఘటనపై మృతుడి తండ్రి తెల్లం రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో నిందితులైన ద్వార మణికంఠ మరియు బర్ల వినయ్‌లను, శుక్రవారం 20.11.2026వ తేదీన భద్రాచలం పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఇరువురు యువకులను పోలీసులు న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రాచలం పట్టణ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటాము. అని డి.ఎస్.పి అరుణ్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ సట్ల రాజు ఎస్సై రాజేష్ ఏఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

మాదకద్రవ్యాల నిర్మూలనపై న్యాయ అవగాహన సదస్సులో

న్యాయమూర్తి వి. రత్నకుమారి

రామన్నపేట, నవంబర్ 21 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి ఆరోగ్యానికే కాకుండా కుటుంబ వ్యవస్థకు, సమాజానికి, దేశ భవిష్యత్తుకు తీవ్ర నష్టం కలిగిస్తుందని రామన్నపేట అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి వి. రత్నకుమారి అన్నారు. విద్యార్థి దశ నుంచే మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ఆమె సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రామన్నపేట మండల న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మాదకద్రవ్య రహిత భారతదేశ నిర్మాణ లక్ష్యంతో చేపట్టిన అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం రామన్నపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన, వాటి దుష్పరిణామాలపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి వి. రత్నకుమారి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత జీవితాలు నాశనమవడమే కాకుండా శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. చెడు





అలవాట్లకు ఆకర్షితులు కాకుండా విద్యపై దృష్టి సారించి, క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు. యువత దేశానికి వెన్నెముక అని, విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని పేర్కొన్నారు. మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఎవరైనా మాదకద్రవ్యాల వినియోగానికి అలవాటు



పడినట్లు గుర్తిస్తే వారిని అవమానించకుండా, నిర్లక్ష్యం చేయకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారుల సహకారంతో తగిన మానసిక సలహాలు, వైద్య చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సరైన సమయంలో అవగాహన కల్పించి సహాయం అందించడం ద్వారా యువతను వ్యసనాల నుంచి బయటపడేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎం.ఏ. ఖలీద్, న్యాయవాదులు కె. శ్రీనివాస్, బి. దేవిడ్, కె. రాందాస్, టి. కిరణ్ కుమార్, ఎన్. రమేష్, శ్రీశైలం, కె. యాదయ్య, రామన్నపేట ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఉప పరిశీలకుడు అరుణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నషా ముక్త్ భారత్' అవగాహన కార్యక్రమం

గంజాయి, మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

ఎస్ఐ గోపాల్ రెడ్డి

సూర్యాపేట (నేరేడుచర్ల)నవంబర్21(తొలి వార్త) సూర్యాపేట జిల్లా ఎస్పీ శ్రీ కె. నర్సింహా, ఐపీఎస్ ఆదేశాల మేరకు నేరేడుచర్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈరోజు "మై భారత్" కార్యక్రమం లో భాగంగా 'నషా ముక్త్ భారత్' మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేరేడుచర్ల ఎస్ఐ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథి గా,మై భారత్ జిల్లా యూత్ ఆఫీసర్ గౌతమ్ రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి నీరజ,ప్రోగ్రాం వాలంటీర్ బి. నాగేందర్, మరియు అధ్యాపకుల సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోలీస్ కళాబృందం సభ్యులు తమ కళా ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, గంజాయి వ్యసనానికి గురవుతున్న యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ అభివృద్ధికి యువశక్తి ఎంతో అవసరమని, మాదకద్రవ్యాల మత్తులో యువత





తమ శక్తిసామర్థ్యాలను కోల్పోవడం సమాజానికి తీవ్ర నష్టమని తెలిపారు. గంజాయి అనే మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గంజాయి సేవించడం, సరఫరా చేయడం, రవాణా చేయడం వంటివి చట్టవిరుద్ధం. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. గంజాయి వ్యసనానికి గురైన వారిని గుర్తించి, అవసరమైన వారికి డీ-అడిక్షన్ కేంద్రాల్లో కౌన్సెలింగ్ అందించి, తిరిగి సాధారణ జీవన విధానంలోకి తీసుకురావడానికి పోలీస్ శాఖ కృషి చేస్తోందని తెలిపారు. అనుమానితుల విషయంలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, నిపుణుల సూచనల మేరకు చికిత్స మరియు పునరావాస చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. గంజాయి అనే మత్తు మహమ్మారి మన యువతను, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. తమ పరిసరాల్లో ఎవరైనా గంజాయి సేవిస్తున్నట్లు, సరఫరా చేస్తున్నట్లు లేదా రవాణా చేస్తున్నట్లు గుర్తించినా, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వనపర్తి శ్రీనివాసులు సీనియర్ అధ్యాపకులు వెంకటరమణ, పోలీస్ కళాబృందం ఇన్చార్జి యల్లన్న సభ్యులు గోపయ్య, ఈశ్వర చారి, సత్యం, గురులింగం, కృష్ణ, నాగార్జున, కళాశాల అధ్యాపకులు, ప్రణీత వెంకన్న మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మత్స్య కార్మికులకు ప్రభుత్వం 10వేల ఆర్థిక సాయం అందజేయాలి.

జిల్లా కేంద్రంలో 10 ఎకరాల స్థలం కేటాయించి ఫిష్ కల్చర్ ను ఏర్పాటు చేయాలి.

జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్.

కలెక్టరేట్ లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం.

మహబూబాబాద్ నవంబర్ 21 (తొలివార్త) చెరువులలో నీళ్లు లేక మత్స్య కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతి మత్స్య కార్మికుల కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక చేయూత ప్రభుత్వం అందజేసి మత్స్య కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని.. జిల్లా కేంద్రంలో 10 ఎకరాల స్థలం కేటాయించి ఫిష్ కల్చర్ ను ఏర్పాటు చేయాలని జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు



రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం కలెక్టరేట్ లోని జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో మత్స్య శాఖ ఇన్స్పెక్టర్ దామెర శ్రీనివాస్ అధ్యక్షతన ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తూరు రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఏలినినో ప్రభావంతో చెరువులు అన్ని ఎండి పోయినందున మత్స్యకారుల జీవన విధానంపై తీవ్ర ప్రభావం ఏర్పడింది. అందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 10,000 ఆర్థిక సాయం అందజేయాలని వారు కోరారు. అలాగే 50 సంవత్సరాలు నిండిన మత్స్యకారునికి ఆసరా పింఛన్లు మంజూరు చేయాలి. ప్రభుత్వం మత్యకారుల కొరకు ఉచిత చేప పిల్లల పంపిణీలో భాగంగా నగదు బదులు చేసి మత్స్యకార్లకు ప్రత్యక్షంగా సాయం చేయాలని వారు కోరారు. మత్స్య కారులకు తక్కువ విస్తీర్ణంలో ఉన్నటువంటి వారి యొక్క స్థలంలో చేపల చెరువులకు తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అవకాశం ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్, మాట్లాడుతూ జిల్లాలో 10 ఎకరాల విస్తీర్ణంతో ఉన్నటువంటి స్థలాన్ని మత్స్యశాఖ అప్పగించి అధునాతన ఫిష్ కల్చర్ ని ఏర్పాటు చేయాలని మత్స్యకారుల జీవనోపాధిగా కల్పించే విధంగా నూతన ప్రమాణాలు ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు చిల్లా సహదేవ్ ముదిరాజ్ ఈ సమావేశంలో పిట్టల ధనుంజయ, పెద్ది సైదులు పిడుగు వెంకన్న, నగేష్, బాసణబోయిన ఎంకన్న, సైదులు, వివిధ మండలాల మత్స్యకారులు పాల్గొన్నారు.

బాలికల భద్రతకు చట్టాలు అండగా ఉంటాయి

వేధింపులకు గురైతే భయపడకుండా ఫిర్యాదు చేయాలి

రామన్నపేట, నవంబర్ 21 (తొలి వార్త) విద్యార్థినులు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా ధైర్యంగా సంబంధిత అధికారులకు తెలియజేయాలని, బాలికల రక్షణకు చట్టాలు అండగా ఉంటాయని రామన్నపేట మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ న్యాయమూర్తి జి. సబిత సూచించారు. విద్యార్థుల భద్రత, రక్షణతో పాటు వారికి సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. అడ్డగూడూరు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఇటీవల బాలికల పట్ల వంట మనిషి అసభ్యంగా ప్రవర్తించిన ఘటన నేపథ్యంలో న్యాయమూర్తి జి. సబిత పాఠశాలను సందర్శించారు. ఈ ఘటనకు సంబంధించి సదరు వ్యక్తిపై బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం కింద కేసు నమోదు కాగా, పోలీసు శాఖ చట్టపరమైన చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో విద్యార్థినుల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించి, వారికి ధైర్యం, భరోసా కల్పించాలనే ఉద్దేశంతో స్థానిక ఉప పరిశీలకుడు, శిశు అభివృద్ధి, సంరక్షణ అధికారి కలిసి ఆమె పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలల హక్కులు, బాలల రక్షణ చట్టాలు, పోక్సో చట్టంలోని నిబంధనలు, మంచి స్పర్శ--చెడు స్పర్శ మధ్య తేడాలు,





మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, లైంగిక వేధింపులకు గురిచేసినా మౌనంగా ఉండకుండా వెంటనే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లేదా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. బాలికల గౌరవం, భద్రతకు భంగం కలిగించే చర్యలను చట్టం తీవ్రంగా పరిగణిస్తుందని వివరించారు. విద్యార్థినులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ధైర్యంగా చదువుపై దృష్టి సారించాలని భరోసా



ఇచ్చారు. పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, బాలికలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాలల రక్షణ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు తమ హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు.

ఆదివాసి ఆణిముత్యం కల్లూరి దక్షిత్

రాష్ట్ర జూనియర్ ఖో ఖో జట్టుకు ఎంపిక

హర్షం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు





భద్రాద్రి జిల్లా నవంబర్ 21(తొలి వార్త) అశ్వాపురం మండల పరిధిలోని అమెర్ద గ్రామానికి చెందిన విద్యార్థి కల్లూరి దక్షిత్ రాష్ట్రస్థాయి జూనియర్ ఖో-ఖో జట్టుకు ఎంపికై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలానికి గర్వకారణంగా నిలిచాడు. మండల పరిధిలోని అమెర్ద గ్రామపంచాయతీ తెల్లం గుంపునకు చెందిన కల్లూరి నరసింహారావు, వెంకటలక్ష్మి దంపతుల కుమారుడైన దక్షిత్ ఈ నెల 27న జరగనున్న రాష్ట్రస్థాయి జూనియర్ ఖో-ఖో ఇంటర్ డిస్ట్రిక్ట్ పోటీలకు ఎంపికయ్యాడు. ప్రస్తుతం కల్లూరి దక్షిత్ పాల్వంచ మండలంలోని కిన్నెరసాని గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. చదువుతోపాటు క్రీడల్లోనూ ఆసక్తి కనబరుస్తూ, క్రమశిక్షణతో సాధన చేసి రాష్ట్రస్థాయి జట్టుకు, ఆదివాసి ఆణిముత్యం కల్లూరి దక్షిత్ ఎంపిక కావడం అభినందనీయమని, బాలుడి తల్లిదండ్రులు మరియు అమెర్ద గ్రామ ప్రజలు,హర్షం ,వ్యక్తం ,చేస్తున్నారు. గ్రామీణ ప్రతిభకు ప్రభుత్వ ప్రోత్సాహం అవసరం! గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది విద్యార్థుల్లో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని, సరైన శిక్షణ, ప్రోత్సాహం, ఆర్థిక సహకారం అందిస్తే వారు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరని స్థానికులు,అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన దక్షిత్‌కు ప్రయాణ ఖర్చులు, క్రీడా సామగ్రి, ఇతర అవసరాల నిమిత్తం స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత క్రీడా శాఖ అధికారులు, ఐటీడీఏ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సహాయం అందించి అండగా నిలవాలని కోరుతున్నారు. ప్రతిభకు ప్రోత్సాహం.. భవిష్యత్తుకు బంగారు బాట!దక్షిత్ లాంటి ప్రతిభావంతులైన ఆదివాసీ, గ్రామీణ విద్యార్థులను గుర్తించి ప్రత్యేక క్రీడా ప్రోత్సాహకాలు అందించాలని, గురుకుల పాఠశాలల్లో క్రీడలకు మరింత ప్రాధాన్యత కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో దక్షిత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించి అశ్వాపురం మండలానికి, తన పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆకాంక్షించారు.

ఎస్.లింగోటం గ్రామ కాంగ్రెస్

అధ్యక్షుడిగా చేవెళ్ల శివకృష్ణ ఏకగ్రీవ ఎన్నిక

30 మందితో మూడు బూత్ కమిటీల ఏర్పాటు

చౌటుప్పల్,నవంబర్ 21(తొలివార్త): చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ నూతన అధ్యక్షుడిగా చేవెళ్లి శివకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ నాయకులు,కార్యకర్తల ఏకాభిప్రాయంతో చేవెళ్లి శివకృష్ణను గ్రామశాఖ నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.అదేవిధంగా గ్రామంలోని మూడు పోలింగ్ బూత్‌లకు సంబంధించి మొత్తం 30 మందితో బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి,పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి నూతన కమిటీలు కృషి చేయాలని ఆకాంక్షించారు.

నూతన అధ్యక్షుడు చేవెళ్లి శివకృష్ణ మాట్లాడుతూ..

తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మండల నాయకులకు,గ్రామ నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.అందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్,పిఏసిఎస్ చైర్మన్ ఈదుల మస్తాన్ బాబు,ఏఎంసి వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, అంజయ్య,ఉప్పు భద్రయ్య,సర్పంచ్ బీమిడి ప్రదీప్ జీ, బొడిగె ఆనంద్ గౌడ్, అర్థ వెంకట రెడ్డి, శ్రీజాల మల్లేష్,శేఖర్ గౌడ్,గుండు మల్లయ్య, మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబ సభ్యులు జీవిత బీమాకు దరఖాస్తు చేసుకోవాలి..

తహసిల్దార్ శ్రీనివాసరావు..



నూతనకల్, నవంబర్ 21 (తొలి వార్త) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి ప్రతి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవాలని మండల తహసిల్దార్ శ్రీనివాసరావు పేర్కొన్నారు.శనివారం మండల పరిధిలోని బక్కహేమ్లా తండా గ్రామపంచాయతీలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ప్రతి కుటుంబంలో ఒక వ్యక్తికి జీవిత బీమా పథకం వర్తిస్తుందని మిగతా కుటుంబ సభ్యులందరికీ నామినీ గా చేసుకునే అవకాశం కల్పించబడిందని దీనికై 18 నుండి 59 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అర్హులని తెలిపారు.అనుకోని పరిస్థితులలో కుటుంబ పెద్దను కోల్పోయినట్లయితే ప్రభుత్వం తరఫున ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ పథకం ఉపకరిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు కృష్ణ నాయక్, పంచాయతీ కార్యదర్శి సత్యవతి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు,డాటా ఎంట్రీ ఆపరేటర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు కార్పొరేషన్ చివరి సమావేశంలో

ఎమ్మెల్యే కోటంరెడ్డి కీలక వ్యాఖ్యలు

రాజకీయాల్లో ఎవరికీ వీడ్కోలు అనేది ఉండదన్న ఎమ్మెల్యే కోటంరెడ్డి

కార్పొరేటర్ అయినా, మాజీ కార్పొరేటర్ అయినా రాజకీయ సేవలో సమానమేనని వెల్లడి

ఎన్నికల తర్వాత రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని పిలుపు



రాజకీయాల్లో వీడ్కోలు అనేది ఉండదని నెల్లూరు రూరల్ టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. పదవిలో ఉన్న కార్పొరేటర్ అయినా, మాజీ కార్పొరేటర్ అయినా ప్రజాసేవలో అందరికీ సమాన భాగస్వామ్యం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నెల్లూరు నగర పాలక సంస్థ చివరి సర్వ సభ్య సమావేశం వీడ్కోలు సభగా జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రజాప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన అవశ్యకతను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రజలతో కలిసి నడిచేవారికి, ప్రజా సమస్యలపై పనిచేసేవారికి ఎప్పుడూ గౌరవం లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజా శ్రేయస్సు కోసం అందరం కలిసికట్టుగా పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. పదవీకాలం ముగిసినంత మాత్రాన ప్రజలకు దూరం కాకూడదని హితవు పలికారు. ఎన్నికల సమయంలో రాజకీయ వ్యూహాలు, ఎత్తులు పైఎత్తులు వేయడం సహజమని కోటంరెడ్డి వ్యాఖ్యానించారు. అయితే ఎన్నికలు ముగిసిన తర్వాత ఆ రాజకీయాలను పక్కన పెట్టాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఏకమై ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు.

ఏడుగురి పై తహసీల్దార్ ఎదుట బైండోవర్ కేసులు



పినపాక,నవంబర్ 21 (తొలి వార్త) పినపాక మండలంలో నాటు సారా విక్రయాలకు పాల్పడుతున్న ఏడుగురిపై ఎక్సైజ్ అధికారులు చర్యలు చేపట్టారు. వివిధ గ్రామపంచాయతీలకు చెందిన ఏడుగురిని గుర్తించి పినపాక తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ కేసులు నమోదు చేసి హెచ్చరికలు జారీ చేశారు. మండలంలోని ఎల్చిరెడ్డిపల్లి గ్రామపంచాయతీకి చెందిన ఇద్దరు, భూపాలపట్నం గ్రామపంచాయతీకి చెందిన ముగ్గురు, దుగినపల్లి గ్రామపంచాయతీకి చెందిన ఇద్దరు నాటు సారా విక్రయదారులను ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వీరిని పినపాక తహసీల్దార్ కార్యాలయంలో హాజరుపరిచి బైండోవర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పినపాక తహసీల్దార్ జి. శ్రీనివాసరావు నాటు సారా విక్రయాలకు పాల్పడవద్దని వారిని మందలించారు. బైండోవర్ అయిన అనంతరం ఏడాది కాలంలో మళ్లీ నాటు సారా విక్రయాలు చేస్తూ పట్టుబడితే రూ.లక్ష జరిమానాతో పాటు ఏడాది జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. మండలంలో నాటు సారా తయారీ, విక్రయాలు, అక్రమ రవాణాపై నిరంతర నిఘా కొనసాగిస్తామని ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన నాటు సారా విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్, ఎక్సైజ్ అధికారులు స్పష్టం చేశారు.

శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు

ఎమ్మెల్సీతో పాటు మంత్రి పదవి ఇవ్వాలి

తుమ్మల నాగరాజు రెడ్డి బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు



చిట్యాల,నవంబర్21 (తొలివార్త) డిసెంబర్ 9న సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ యువజన సంఘం చిట్యాల మండల అధ్యక్షులు తుమ్మల నాగరాజు రెడ్డి డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కల్పించడంతో పాటు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుడు,బిఆర్ఎస్ యువజన సంఘం చిట్యాల మండల అధ్యక్షులు తుమ్మల నాగరాజు రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శంకరమ్మకు ఎమ్మెల్సీ ఎందుకు ఇవ్వలేదు,మంత్రి పదవి ఎందుకు కల్పించలేదు అని పదేపదే ప్రశ్నించడం కంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాన్ని ఆమెకు కేటాయించి, మంత్రివర్గంలోకి తీసుకోవాలని అన్నారు.తద్వారా తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడి కుటుంబానికి సముచిత గౌరవం ఇచ్చినట్లవుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేతిగా భావించే సోనియాగాంధీ జన్మదినమైన డిసెంబర్ 9వ తేదీనైనా అమరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు ఎమ్మెల్సీ పదవి కల్పించి,మంత్రి పదవి ఇచ్చి తెలంగాణ సమాజం ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు.అదేవిధంగా డిసెంబర్ 9న తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తామని ప్రకటించిన ఇంటి స్థలాల పట్టాలను అందజేయాలని డిమాండ్ చేశారు.ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు నెలవారీ పింఛన్,ఆర్థిక సహాయం,ఉపాధి అవకాశాల కల్పనపై స్పష్టమైన ప్రకటన చేసి,ఆ రోజే వాటిని అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని తుమ్మల నాగరాజు రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.

న్యూ ప్రశాంత్ నగర్ కాలనీలో పర్యటన.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,నవంబర్ 21,తొలి వార్త ప్రతి నిధి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ (కుత్బుల్లాపూర్ డివిజన్) పరిధిలోని న్యూ ప్రశాంత్ నగర్ కాలనీ వాసులు తమ కాలనీలోని సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలియజేయడంతో, కాలనీ వాసులతో కలిసి కాలనీలో పర్యటించి డ్రైనేజీ (యూజీడీ), మంజీరా నీటి పైప్‌లైన్ లీకేజీ, పారిశుధ్య సమస్యలను పరిశీలించి, సమస్యలను వెంటనే పరిష్కరించేలా సంబంధిత జి ఏచ్ ఎం సి మరియు వాటర్ వర్క్స్ అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి.

చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జిని

మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ న్యాయవాది వాకిటి నర్సింహ్మారెడ్డి



చౌటుప్పల్,నవంబర్ 21(తొలివార్త): చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు కోర్టుకు నూతన జూనియర్ సివిల్ జడ్జిగా ఎం.డి. గౌస్ పాషా నియమితులయ్యారు.ఈనెల 11వ తేదీన బాధ్యతలు స్వీకరించిన విషయం విధితమే.ఈ సందర్భంగా చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎండి.గౌస్ పాషాను చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు ప్రభుత్వ న్యాయవాది వాకిటి నరసింహారెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.మొక్కను అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం జడ్జి ఎండి.గౌస్ పాషా ప్రభుత్వ న్యాయవాది వాకిటి నర్సింహ్మారెడ్డి తో ప్రత్యేకంగా మాట్లాడారు.చౌటుప్పల్ కోర్టులో ప్రభుత్వ కేసుల నిర్వహణ, పురోగతి ఎలా ఉందని ప్రత్యేకంగా ఆరా తీశారు.ప్రభుత్వ కేసుల విచారణ,వాటి పురోగతి తదితర అంశాలపై ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి పాల పరమేష్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం..



నూతనకల్, నవంబర్ 21 (తొలి వార్త) మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్రు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశ నుండే జీవిత లక్ష్యాన్ని ఎంచుకొని తమ లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలు పోషించి పలువురిని అలరింపజేశారు.కలెక్టర్ గా ఎస్ నిషిత,డీఈవోగా ఎం వీరభద్ర, ఎంఈఓ గా డి శశిత, గ్రామ సర్పంచ్ గా టీ భావగ్న, ప్రధానోపాధ్యాయులుగా డి లక్షిత, ఉపాధ్యాయులుగా వి శివ రాజేశ్వరి, వి యశస్విని, ఎం యశ్వంత్, యు జయశ్రీ, ఎన్ స్నేహ, టీ చైత్ర, డి మోక్షిత, కే యశశ్రీ, ఎం గణపతి లు పాత్రలను పోషించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుగులోతు సోమాని,వీరమల్ల సైదులు, గోసుల వెంకన్న,తోట రాంబాబు,ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ దుబాని,గౌతమి తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే..

ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం..

ఎమ్మెల్యే మందుల సామేల్..







నూతనకల్, నవంబర్ 21 (తొలి వార్త) ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని అలుగునూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని అదే గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించు నూతన గ్రామపంచాయతీ భవనం ను, అంగన్వాడి భవనముల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అదే గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు.అనంతరం దిర్శనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించారు.అనంతరం బిక్కుమల్ల గ్రామపంచాయతీలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంను ప్రారంభించడంతో పాటు నూతన వివో బిల్డింగులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేద,మధ్యతరగతి కుటుంబాలకు భరోసా కల్పించి అండగా నిలిచేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తుందని అన్నారు.ఈ పథకం ప్రతి కుటుంబానికి వర్తిస్తుందని, కుటుంబంలో ఒక వ్యక్తికి ఈ బీమా పథకాన్ని వర్తింప చేయడంతో పాటు కుటుంబ సభ్యులందరికీ నామినీగా ఎంచుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని దీనికి ప్రతి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా ప్రభుత్వ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసి అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి,సర్పంచులు కాస నరేందర్ యాదవ్,పాండవుల లింగయ్య,రామసహాయం మమత అనుపమ్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత,ఎంపీ ఓ హరి సింగ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,నాయకులు బంటు బద్రి,బంటు క్రాంతి,పాల్వాయి నాగరాజు,ఉప్పల పాపయ్య,లింగాల రామచంద్రయ్య,నకిరేకంటి వెంకన్న,ఇరుగు కిరణ్ కుమార్, బోల్క సైదులు యాదవ్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,డాటా ఎంట్రీ ఆపరేటర్లు ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

భువనగిరి పట్టణంలో 107 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





భువనగిరి, నవంబర్ 21 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి భాగ్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. భువనగిరి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పట్టణానికి మంజూరైన 107 ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన మంజూరు పత్రాలను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలనే సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు వివరించారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే ఆశ ఉంటుందని, ఆ ఆశను నిజం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ఉద్దేశమని పేర్కొన్నారు.



అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి విడతల వారీగా ఇళ్ల మంజూరు ప్రక్రియ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత సమయంలో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. భువనగిరి పట్టణ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని, నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా తన వంతు ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తమ సొంతింటి కల సాకారం కానుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రజా ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి-రవికుమార్, వైస్ చైర్పర్సన్ పోతంశెట్టి మంజుల- వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

విద్యార్థులపై ఫీజుల భారం మోపడం సరికాదు: పుప్పాల భాస్కర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 21,తొలి వార్త ప్రతి నిధి. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడొద్దు -- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఇప్పటివరకు విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న నేపథ్యంలో, ఆ భారాన్ని విద్యార్థులపై మోపుతూ ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేయడం ఏమాత్రం సమంజసం కాదని సిఎంసీ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ తీవ్రంగా ఖండించారు.రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వేలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా ఉన్నత విద్యను అభ్యసించి తమ జీవితాల్లో స్థిరపడాలని ఆశపడుతున్న విద్యార్థులకు ఈ పరిస్థితి శాపంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి చదువులు పూర్తి చేసి, వివిధ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు సాధించినప్పటికీ, కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో తమకు వచ్చిన ఉద్యోగ అవకాశాలను సైతం కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని తెలిపారు.ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు అందలేదనే కారణంతో విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను నిలిపివేయడం, ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజులను విద్యార్థుల నుంచి వసూలు చేసేందుకు ప్రయత్నించడం బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. కొంతమంది కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు చెల్లించాలని ఒత్తిడి చేస్తూ, ప్రస్తుతం మీరు ఫీజు చెల్లిస్తే, భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి రీయింబర్స్‌మెంట్ వచ్చిన తర్వాత ఆ మొత్తాన్ని తిరిగి ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ప్రభుత్వం మరియు కళాశాలల మధ్య ఉన్న ఆర్థిక సమస్యలకు విద్యార్థులను బాధ్యులను చేయడం అన్యాయం. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నమ్ముకుని ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థుల కుటుంబాలపై మళ్లీ వేలాది, లక్షల రూపాయల అదనపు ఆర్థిక భారం మోపడం వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడమే అవుతుంది. ఒకవైపు విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వం చెబుతూనే, మరోవైపు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా వారి జీవితాలతో చెలగాటమాడటం సరికాదని అన్నారు. విద్యార్థులు చదువులు పూర్తి చేసుకుని ఉద్యోగాల్లో చేరాల్సిన కీలక సమయంలో సర్టిఫికెట్లు అందక ఇబ్బందులు పడటం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని పుప్పాల భాస్కర్ డిమాండ్ చేస్తూ:

1. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. 2. ఫీజుల పేరుతో విద్యార్థులపై కళాశాల యాజమాన్యాలు ఒత్తిడి చేయకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. 3. ఫీజు బకాయిల కారణంగా విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు నిలిపివేయకుండా తగిన చర్యలు తీసుకోవాలి. 4. ఉన్నత విద్యను పూర్తి చేసి ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సర్టిఫికెట్లు అందేలా చూడాలి. 5. పేద మరియు మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి.విద్యార్థుల చదువు, వారి భవిష్యత్తు, వారి ఉపాధి అవకాశాలు ప్రభుత్వానికి ప్రాధాన్యత కావాలి. ప్రభుత్వ బాధ్యతను విద్యార్థులపైకి నెట్టడం మానుకోవాలి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని పుప్పాల భాస్కర్ డిమాండ్ చేశారు.

నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలి..

మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి..



నూతనకల్, నవంబర్ 21 (తొలి వార్త) రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,సర్పంచ్ ఇమ్మడి జయ కుమార్ లు అన్నారు.శనివారం మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాల్వాయి నాగయ్య, నాయకులు కుంట పవన్ రెడ్డి, తొనుకునూరి సైదులు గౌడ్, నకిరేకంటి వెంకన్న,కుంట్ల చంద్రారెడ్డి,ఎలిపెద్ది రవీందర్ రెడ్డి,కుంట్ల మోహన్ రెడ్డి, బత్తుల జనార్ధన్ గౌడ్,శనిగల సందీప్,ఏనుగుతల మహేష్,సై రెడ్డి వెంకట్ రెడ్డి,మహిళా సంఘం సభ్యులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆసియాలోనే అతి పెద్ద రిలయన్స్ పానీయాల ఫ్యాక్టరీ..

ఓర్వకల్లు వేదికగా కాంపా కోలా ప్రస్థానం మళ్లీ మొదలైంది: లోకేశ్

కర్నూలు జిల్లా ఓర్వకల్లులో రిలయన్స్ అతిపెద్ద ప్లాంట్

కేవలం ఏడాది వ్యవధిలోనే పూర్తయిన ప్రాజెక్ట్

కాంపా కోలా జ్యూస్‌ల తయారీ ప్రారంభం

స్థానిక యువతకు 1200 ప్రత్యక్ష ఉద్యోగాలు

వలసలు తగ్గిస్తూ సొంత జిల్లాలోనే ఉపాధి



ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో మరో కీలక మైలురాయి నమోదైంది. ప్రముఖ దిగ్గజ సంస్థ రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, కర్నూలు జిల్లా ఓర్వకల్లులో ఏర్పాటు చేసిన ఆసియాలోనే అతిపెద్ద బెవరేజ్ ప్లాంట్‌ను విజయవంతంగా ప్రారంభించింది. శంకుస్థాపన జరిగిన కేవలం 12 నెలల వ్యవధిలోలోనే ఇంతటి భారీ అత్యాధునిక తయారీ నాకేంద్రాన్ని పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభించడం విశేషం. ఈ సాయంత్రం ఐదు గంటలకు ఓ భారీ ప్రకటన ఉంటుందన్న మంత్రి నారా లోకేశ్.. చెప్పినట్టుగానే ఈ మేరకు ప్రకటన చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో గత ఏడాది నవంబర్‌లో ఈ ప్రాజెక్టుకు భూమిపూజ జరిగింది. పనులను శరవేగంగా పూర్తి చేసుకున్న ఈ ప్రపంచ స్థాయి ప్లాంట్‌లో ఇప్పటికే కాంపా కోలా, పండ్ల రసాలు (జ్యూస్‌లు), ప్యాకేజ్డ్ తాగునీటి ఉత్పత్తి మొదలైంది. ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానానికి ఈ ప్లాంట్ అత్యుత్తమ నిదర్శనంగా నిలిచింది. తరతరాల భారతీయులకు సుపరిచితమైన స్వదేశీ బ్రాండ్ కాంపా కోలా, ఇప్పుడు రాయలసీమ గడ్డ నుంచి సరికొత్త రూపుతో పునర్జన్మ పొందింది. ఓర్వకల్లులో తయారయ్యే ఈ ఉత్పత్తులు దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారులకే కాకుండా, అంతర్జాతీయ మార్కెట్లకు కూడా సరఫరా కానున్నాయి. ప్రపంచస్థాయి దిగ్గజ సంస్థలతో పోటీ పడేందుకు స్వదేశీ బ్రాండ్‌కు ఆంధ్రప్రదేశ్ కేంద్ర బిందువుగా మారడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా స్థానిక యువతకు విస్తృత అవకాశాలు దక్కాయి. గతంలో ఉద్యోగాల కోసం సుదూర ప్రాంతాలకు, ఇతర మెట్రో నగరాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితులు ఉండేవి. అయితే ఇప్పుడు నంద్యాలకు చెందిన మహేష్ హరి, కర్నూలుకు చెందిన ఆర్.కె. స్ఫూర్తి వంటి ఎంతో మంది స్థానిక యువతీయువకులు తమ సొంత ప్రాంతంలోనే,

సైబరాబాద్‌కు ట్విన్ టవర్స్!

హైటెక్ హంగులతో 8 అంతస్తుల్లో నిర్మాణం

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి

ఐటీ కార్యాలయాన్ని తలపించేలా డిజైన్లు చేయించారు. ట్విన్ టవర్ల తరహా కార్యాలయ నిర్మాణానికి టెండర్లు పిలిచారు



ట్విన్ టవర్లలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నిర్మాణానికి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఎనిమిది అడుగుల ఎత్తు, సుమారు 2.5 లక్షల చదరపు అడుగుల విస్తర్ణంతో భవనాన్ని అన్ని హంగులతో నిర్మించేందుకు సైబరాబాద్ నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం టెండర్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.సీఎంసీ కార్యాలయ భవన నిర్మాణానికి అంచనా వ్యయం రూ.169 కోట్లు కాగా, ట్యాక్సులు పోనూ రూ.125.79 కోట్లను కాంట్రాక్టు వ్యయంగా అధికారులు నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన టెండర్ ప్రక్రియలో ఏదైనా స్పెషల్ క్లాస్ గుత్తేదారు సంస్థ పాల్గొనవచ్చని తెలిపారు. ఒప్పందం జరిగిన 12 నెలల్లోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. మాదాపూర్ హైటెక్స్‌లోని 4.1 ఎకరాల విస్తీర్ణంలో సీఎంసీ కార్యాలయ నిర్మాణం చేపట్టనున్నారు.సీఎంసీ (సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) ప్రస్తుతం హైటెక్స్ వద్దనున్న న్యాక్ బిల్డింగ్‌లో తాత్కాలికంగా కొనసాగుతోంది. పూర్తిస్థాయి కార్యాలయం ప్రపంచ స్థాయి ఐటీ కంపెనీని తలపించే విధంగా ఉండాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల నేపథ్యంలో కమిషనర్ జి.సృజన డిజైన్లు తయారు చేయించారు.వేర్వేరు నమూనాల నుంచి రెండు టవర్లు, 8 అంతస్తుల్లో రూపుదిద్దుకున్న భవనానికి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆమోదం తెలిపింది. బయటి వైపున కనిపించే అద్దాలు ముదురు కాఫీ రంగులో ఉండనున్నాయని తెలుస్తోంది. ప్రతి ఫ్లోర్‌కు అన్ని వైపుల నుంచి గాలి, వెలుతురు అందేవిధంగా డిజైన్ ఉంటుంది. ఖానామెట్‌లోని హైటెక్స్, నోవాటెల్ మధ్యలో ఆఫీస్ రాబోతుంది. దీని వెనుక చెరువు ఉంటుంది. ఓ టవర్ ఆరు అంతస్తుల్లో, మరో టవర్ 8 అంతస్తుల్లో నిర్మాణం చేపట్టనున్నారు.

ఐటీ శాఖ మంత్రి పేరుతో భారీ మోసం

ఉద్యోగాల పేరు చెప్పి రూ.50 లక్షలు వసూలు

ఐటీ శాఖ మంత్రి ఓఎస్‌డీ అని నమ్మించారు

నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని ఆశ చూపి రూ. 50 లక్షలు వసూలు చేశారు



ఐటీ శాఖ మంత్రి ఓఎస్‌డీ పేరుతో భారీ మోసం వెలుగు చూసింది. ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి నిందితులు పలువురిని నమ్మించారు. బాధితుల నుంచి రూ.50 లక్షల వరకు కాజేశారు. ఈ మేరకు ఐటీ మంత్రి కార్యాలయానికి ఫిర్యాదులు రావడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దాంతో నకిలీ ఓఎస్‌డీపై పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కేసులోని నిందితులు నకిలీ ఓఎస్‌డీ ఐడీ కార్డు, ప్రభుత్వ నియామక ఉత్తర్వులతో నిరుద్యోగులను మోసం చేశారు. ప్రభుత్వ వెబ్‌సైట్లను పోలిన నకిలీ పోర్టల్స్ సృష్టించి అభ్యర్థులను నమ్మించారు. టీచర్, మున్సిపల్ అటెండర్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్, రికార్డ్ అసిస్టెంట్ ఉద్యోగాల పేరుతో వసూళ్లు చేశారు. ఈ నేపథ్యంలోనే ఉద్యోగాలు వస్తాయని నమ్మిన నలుగురు బాధితులు, వారు అడిగినంత సొమ్మును అప్పగించారు. ఇలా వీరి నుంచి రూ.50.87 లక్షలు వసూలు చేశారు.డబ్బులిచ్చి కాలం గడుస్తున్నా నిందితుల నుంచి స్పందన కరువవడంతో మోసపోయామని గ్రహించిన బాధితులు మంత్రి కార్యాలయాన్ని సందర్శించారు. జరిగిన విషయాన్ని కార్యాలయంలో వెల్లడించారు. దీంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అనంతరం నకిలీ ఓఎస్‌డీపై పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నకిలీ వెబ్‌సైట్లు, డిజిటల్ ఆధారాలు, బ్యాంకు లావాదేవీలపై సమగ్ర దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు.అయితే పోలీసుల విచారణ అనంతరం ఈ కేసులో ప్రధాన నిందితుడు హైదరాబాద్‌లోని రామంతపూర్‌కు చెందిన రవికిరణ్, మీ సేవ నిర్వాహకుడు గుంటూరు రవికుమార్‌లుగా గుర్తించారు. ఇదే తరహాలో 8 మందిని ప్రభుత్వ ఉద్యోగం పేరుతో మోసం చేసినట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులు గుర్తించారు. నిందితుల నుంచి ఐడీ కార్డ్స్, గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ పేరుతో ఉన్న కారు, పలు డాక్యుమెంట్లు, రూ.2.5 లక్షల నగదును సీజ్ చేశారు. కొలుగూరి రవికిరణ్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు ప్రారంభించారు.

బతికున్న భార్యకు 'డెత్ సర్టిఫికేట్'

రూ.15 లక్షల ఆస్తి కోసం భర్త కన్నింగ్ ప్లాన్

నిజామాబాద్ జిల్లా భార్య పేరు మీద స్థలాన్ని విక్రయించేందుకు ఓ భర్త గుండెపోటుతో చనిపోయినట్లు ఫేక్ సర్టిఫికేట్ సృష్టించిన ఘటన చర్చనీయాంశంగా మారింది



ఆస్తులు, డబ్బుల పంపకాల్లో తేడాలు మనుషుల మధ్య బాంధవ్యాలను చెరిపేస్తున్నాయి. ఆవేశంలో బంధాలను కాలరాసి రక్తపాతం సృష్టిస్తున్నారు. అర్థం లేని కోపాలు, పంతాలతో కుటుంబ విలువల్ని మరిచిపోతున్నారు. ఇటీవల క్షణికావేశంలో అయిన వారిని దారుణంగా హతమార్చిన ఘటనలే అందుకు నిదర్శనం. కానీ ఓ భర్త మాత్రం ఇందుకు పూర్తి విరుద్ధం. భార్య పేరిట ఉన్న ఆస్తిని దక్కించుకునేందుకు అతని కుట్ర చూసి పోలీసులే అవాక్కయ్యారు. సుపారీ గ్యాంగ్‌తో పనిలేకుండా, రక్తం చిందకుండా, అసలు ఆమె ఊపిరే ఆగిపోకుండా ఆమెను అంతమొందించాడు. చివరకు ఆమె తన అస్తిత్వాన్ని నిరూపించుకోవడానికి పోలీస్‌స్టేషన్ మెట్లెక్కాల్సి వచ్చింది. అసలేం జరిగిందంటే నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం పెర్కిట్‌కు చెందిన దేశాయిపేట రవి. డాక్యుమెంట్ రైటర్‌గా పనిచేస్తుండే వాడు. కామారెడ్డి జిల్లా బీర్కూర్‌కు చెందిన గీతాంజలితో 2017లో వివాహమైంది. కుటుంబ పరిస్థితుల దృష్ట్యా రవి దంపతులు కొన్నాళ్లు బీర్కూర్‌లో వేరు కాపురం పెట్టారు. పెళ్లైన కొన్నేళ్ల తర్వాత మనస్పర్థలు తలెత్తాయి. దీంతో గీతాంజలి పుట్టింట్లోనే ఉంటుంది. భార్యతో విభేదాల తర్వాత రవి సొంతూరి వచ్చి ఉంటున్నాడు. కోటార్మూర్ వద్ద భార్య గీతాంజలి పేరుపై ఉన్న 267 గజాల స్థలంపై రవి కన్నుపడింది. ఎలాగైనా దాన్ని అమ్మి సొమ్ము చేసుకోవాలనుకున్నాడు. ఇప్పటికే తనకు దూరంగా ఉంటున్న భార్యకు ఈ విషయం చెబితే ఒప్పుకోదని రవి ఆ స్థలాన్ని చేజిక్కించుకునేందుకు ఓ పథకం వేశాడు.డాక్యుమెంట్ రైటర్‌గా పని చేసిన రవి తన అనుభవాన్ని ఆసరాగా చేసుకుని భార్య 2018వ సంవత్సరంలో గుండెపోటుతో చనిపోయినట్లుగా ఫేక్ సర్టిఫికెట్ సృష్టించాడు. నకిలీ డెత్ సర్టిఫికెట్ ఆధారంగా ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల సమక్షంలో భార్య చనిపోయినట్లు మరణ వాంగ్మూలంతో తహసీల్దార్ కార్యాలయంలో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ పొందాడు. ఆ తరువాత తన భార్య పేరుపై ఉన్న ప్లాట్‌ను తన తల్లి లక్ష్మీబాయి పేరిట గిఫ్ట్‌డీడ్ చేయించి ఆ స్థలాన్ని రూ.15 లక్షలకు మరొకరికి అమ్మేశాడు. ఆశ్చర్యకర విషయం ఏమిటంటే రవి తన లాయర్ ద్వారా 2024 భార్య కాపురానికి రావడం లేదంటూ నోటీసులు పంపించడం ఇందులో మరో ట్విస్ట్.రవి అనే వ్యక్తి ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్. ఆర్మూల్ పెర్కిట్ గ్రామంలోనూ ఉంటున్నాడు. బీర్కూర్ గ్రామానికి చెందిన గీతాంజలిని 2017లో వివాహం చేసుకున్నాడు. ఆ తర్వాత ఇద్దరి మధ్య మనస్పర్థలు తలెత్తాయి. గీతాంజలి పుట్టింట్లోనే ఉంటోంది. భార్యతో విభేదాల తర్వాత రవి 2023లో సొంతూరి వచ్చి ఉంటున్నాడు. భార్య ఆస్తిపై కన్ను పడి 2018లో తన భార్య చనిపోయినట్లు డెత్ సర్టిఫికెట్ సృష్టించి ఆ తర్వాత ఆమె ఆస్తిని వేరొకరికి అమ్ముకున్నాడు.సీఐఐటీవల స్థలం విక్రయించినట్లు తెలుసుకున్న గీతాంజలి పోలీసులను ఆశ్రయించడంతో ఈ నకిలీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. భార్య పేరుపై ఉన్న స్థలం అమ్మేందుకు నిందితుడు ఈ పని చేసినట్లు ఆర్మూర్ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఇక రవి ఆ నకిలీ డెత్ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌ను ఉపయోగించి సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకునే ఆలోచనలో ఉన్నట్లు విచారణలో తేలింది. ఇది గాక నిందితుడిపై మరో రెండు కేసులున్నట్లు పోలీసులు తెలిపారు.విభేదాల వల్ల భార్యతో దూరంగా ఉంటున్న రవి వాటికి పరిష్కారం గురించి ఆలోచించకుండా నకిలీ డెత్ సర్టిఫికెట్ సృష్టించి భార్య ఆస్తిని కాజేయాలనుకున్నాడు. చివరకు జైలు పాలయ్యాడు. అసలు సమగ్ర విచారణ లేకుండా రెవెన్యూ అధికారులు ఇటువంటి నకిలీ పత్రాలు జారీ చేస్తున్న విషయం హాట్ టాపిక్‌గా మారింది. కొందరు కమీషన్లకు ఆశపడి ప్రైవేటు వ్యక్తులతో చేతులు కలిపి ఇటువంటి నేరాలకు పాల్పడుతున్నారని పోలీసులు గుర్తించారు. ఇటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

బొమ్మల కంపెనీలో అగ్నిప్రమాదం

కోట్ల విలువైన ఎలక్ట్రికల్ టాయ్స్ దగ్ధం

విజయవాడ ఆటోనగర్‌లోని బొమ్మల కంపెనీలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది

ఈ ప్రమాదంలో విదేశాలకు ఎగుమతి చేయాల్సిన కోట్లాది రూపాయల ఎలక్ట్రికల్ టాయ్స్ ప్రమాదంలో కాలిపోయాయి

విజయవాడ ఆటోనగర్‌లోని బొమ్మల కంపెనీలో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో విదేశాలకు ఎగుమతి చేయాల్సిన కోట్లాది రూపాయల ఎలక్ట్రికల్ టాయ్స్ ప్రమాదంలో కాలిపోయాయి. ఆటోనగర్ అగ్నిమాపక, పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో కోట్లాది రూపాయల విలువైన ఎలక్ట్రికల్ టాయ్స్ దగ్ధమైనట్లు నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ నుంచి విదేశాలకు నిర్వాహకులు పలురకాల ఎలక్ట్రికల్ టాయ్స్ ఎగుమతి చేస్తున్నారు."విజయవాడ ఆటోనగర్‌లో బొమ్మల కంపెనీలో ఈరోజు ఉదయం 10:30 గంటలకు అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే కోట్లాది రూపాయల ఎలక్ట్రికల్ టాయ్స్ ప్రమాదంలో కాలిపోయాయి. ఈ ప్రమాదం ఎలా జరిగిందని ప్రస్తుతానికి తెలియలేదు. అగ్నిప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే ఫైర్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో మంటలు పక్క భవనాలకు వ్యాపించలేదు. దీనివల్ల ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా చేశాం. ఫిర్యాదులకు అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకుంటాం." విజయవాడలోని ఆటోనగర్ నుంచి విదేశాలకు పలురకాల ఎలక్ట్రికల్ టాయ్స్ ఎగుమతి జరుగుతుంది. అమెరికా, చైనా, బ్యాంకాక్, దుబాయ్‌కు ఎగుమతులు చేస్తున్నారు. మాకు తెలిసిన సమాచారం ప్రకారం దాదాపు రూ. 6 కోట్ల వరకు నష్టం వచ్చిందని తెలుస్తోంది. ఫైర్, పోలీస్ సిబ్బంది చాలా కష్టపడి పనిచేశారు.

"ప్రాణాలు పోతున్నా బస్సు ఆపలేదు"

రోడ్డుపై గ్రామస్థుల బైఠాయింపు

దేవరాపల్లి మండలంలోని కాశీపురం గ్రామస్థులు ఆర్టీసీ బస్సులు నిలపడం లేదంటూ ప్రయాణికులు, గ్రామస్థులు ధర్నాకు దిగారు. దీంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది



మనిషి ప్రాణం ఎప్పుడు ఎలా పోతుందో ఎవరూ ఊహించలేరు. అయితే గుండెపోటు వచ్చినప్పుడు గోల్డెన్ అవర్‌లో అత్యవసర వైద్యం అందిస్తే బ్రతికే అవకాశాలుంటాయి. కానీ ఇలాంటి పరిస్థితిలో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతుంటారు. త్వరగా ఆస్పత్రికి తరలించాలని ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే పరిస్థితులు అనుకూలించకపోతే, సకాలంలో ఆస్పత్రికి చేరక ప్రాణాలు కోల్పోతారు. అలాంటి ఘటనే తాజాగా చోటు చేసుకుంది.అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలంలోని కాశీపురం సమీపంలో సంజీవమెట్ట వద్ద ఓ రోగిని గురువారం విశాఖ ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు 12డి నంబరు బస్సును ఆపారు. కానీ డ్రైవర్ ఆపకుండా వెళ్లిపోయాడు. ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే వ్యక్తి గుండెపోటుతో మరణించాడని స్థానికులు ఆరోపించారు. ఆలస్యం కావడంతో సదరు వ్యక్తి మృతి చెందాడని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్టీసీ బస్సులు నిలపడం లేదంటూ ప్రయాణికులు, గ్రామస్థులు ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. దేవరాపల్లి నుంచి విశాఖపట్నం, అనకాపల్లితో పాటు ఇతర డిపోలకు చెందిన బస్సులను జంక్షన్‌లో నిలపాలని డిమాండ్ చేశారు. డిపో మేనేజర్లు ఆదేశించినా డ్రైవర్లు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.సమాచారం తెలుసుకున్న దేవరాపల్లి ఎస్ఐ సత్యనారాయణ అక్కడకు చేరుకున్నారు. వారితో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. గొడవ జరిగిన ప్రాంతం వేపాడ మండల పరిధిలోనిది కావడంతో ఆ పోలీసు స్టేషన్‌కి సమాచారం అందించారు. అక్కడి పోలీసులు, దేవరాపల్లి ఎస్ఐ ఇరువర్గాల వారికి సర్దిచెప్పడంతో ఎట్టకేలకు వివాదం సద్దుమణిగింది. ట్రాఫిక్‌ను నియంత్రించారు.

వారం క్రితమే జాబ్ - అమెరికాలో నల్గొండ యువకుడి మృతి

అమెరికాలోని న్యూయార్క్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నల్గొండ జిల్లాకు చెందిన సాయితేజ మృతి చెందారు. ఈ ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి



అమెరికాలోని న్యూయార్క్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నల్గొండ జిల్లా యువకుడు మృతి చెందాడు. దారికి అడ్డుగా వచ్చిన జింకను తప్పించే క్రమంలో తన వాహనాన్ని నిలిపే ప్రయత్నం చేయగా, వెనక నుంచి వచ్చిన మరో వాహనం ఢీకొట్టడంతో ప్రాణాలు విడిచాడు. ఇటీవల అమెరికాలో ఉద్యోగం సంపాదించిన కుమారుడు కుటుంబానికి అండగా నిలుస్తాడని కలలు కన్న తల్లిదండ్రులకు తీరని లోటు మిగిల్చాడు. చేతికందివచ్చిన కుమారుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.నల్గొండ జిల్లాలోని మునుగోడుకు చెందిన ఈరమళ్ల ప్రసాద్-శ్రీకన్య దంపతులు ప్రస్తుతం నల్గొండలో నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు సాయితేజ ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. అయితే అతడు బుధవారం రాత్రి హైవేపై ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా రోడ్డుకు అడ్డంగా జింక వచ్చింది. దీంతో సడన్ బ్రేక్ వేయగా, వాహనం జింకను ఢీకొట్టి నిలిచిపోయింది. అదే సమయంలో వెనక నుంచి వచ్చిన సరకు రవాణా వ్యాను ఆగి ఉన్న సాయితేజ కారును బలంగా ఢీకొట్టింది. అనంతరం రోడ్డుపై నిలిచి ఉన్న సరకు రవాణా వ్యానును మరో రెండు వాహనాలు ఢీకొట్టాయి.ఈ ఘోర ప్రమాదంలో సాయితేజ అక్కడికక్కడే మృతి చెందగా, అదే కారులో ప్రయాణిస్తున్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అతడిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ప్రమాద సమయంలో సరకు రవాణా వ్యానును ఢీకొన్ని మరో రెండు వాహనాల్లో ప్రయాణిస్తున్న ఇంకో ఇద్దరికి సైతం స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదంలో మృతి చెందిన సాయితేజ భౌతిక కాయం సోమవారం వరకు నల్గొండకు చేరుకునే అవకాశం ఉంది.ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన సాయితేజ కష్టపడి చదివాడు. వారం రోజుల క్రితమే అక్కడ ఉద్యోగం సంపాదించాడు. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఎంతో సంతోషించారు. ఇక కుమారుడి భవిష్యత్తు బాగుంటుందని తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన కొద్ది రోజులకే సాయితేజను మృత్యువు రోడ్డు ప్రమాద రూపంలో కబళించింది. కన్న బిడ్డ ప్రయోజకుడయ్యాడని సంతోషించేలోపే, అతడు ఇక లేడన్న వార్త ఆ తల్లిదండ్రులను శోకసంద్రంలో ముంచెత్తింది.

విజయవాడలో గ్రిండర్ యాప్‌తో నయా దోపిడీ

కత్తితో బెదిరించి నగదు లూటీ

విజయవాడలో గ్రిండర్ డేటింగ్ యాప్ పేరుతో నయా దోపిడీ జరిగింది

హోమో సెక్సువల్స్ ఉపయోగించే ఈ యాప్ ద్వారా పరిచయం చేసుకుని

బాధితుడిని కత్తితో బెదిరించి నగదు లాక్కెళ్లారు.

గ్రిండర్ డేటింగ్ యాప్ పేరుతో దోపిడీ



విజయవాడలో ఈజీ మనీకి అలవాటుపడి సరికొత్త దోపిడీకి పాల్పడుతున్న ముఠా గుట్టు రట్టైంది. గ్రిండర్ యాప్ ద్వారా యువకులతో పరిచయాలు పెంచుకొని ఆపై బ్లాక్‌మెయిల్ చేసి, దోపిడీకి పాల్పడుతున్న వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. హోమో సెక్సువల్స్ ఉపయోగించే ఈ యాప్ ద్వారా పరిచయం చేసుకుని ఇంటికి వచ్చిన షేక్ మున్నా, శ్రీనివాస్ అనే ఇద్దరు వ్యక్తులు బాధితుడిని కత్తితో బెదిరించి నగదు లాక్కెళ్లారు. ఈ కేసుకు సంబంధించి నిందితులు షేక్ మున్నా, మహంకాళి శ్రీనివాస్ అనే ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.ఈ కేసులో నిందితుడిగా ఉన్న కృష్ణలంకకు చెందిన పాత నేరస్థుడు షేక్ మున్నాపై గతంలోనే వివిధ పోలీస్ స్టేషన్లలో 14 కేసులున్నట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుల ఆరెస్టు వివరాలను సెంట్రల్ జోన్ ఏసీపీ దామోదర్, పటమట సీఐ పవన్ కిశోర్ వెల్లడించారు. తనపై హత్య కేసులు ఉన్నాయని బాధితుడిని భయపెట్టి నిందితుడు షేక్ మున్నా డబ్బులు లాక్కెళ్లినట్లు ఏసీపీ వెల్లడించారు. బాధితుడు ఓ దశలో డబ్బులు లేవు అనడంతో తన చేతిని తానే కోసుకుని బాధితుడిని నిందితుడు భయపెట్టినట్లు ఏసీపీ దామోదర్ తెలిపారు.ఇటీవల గ్రిండర్ డేటింగ్ యాప్ ద్వారా పరిచయమైన వ్యక్తులను కొందరు పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో డబ్బులు డిమాండ్ చేశారు.షేక్ మున్నా, శ్రీనివాస్ అనే ఇద్దరు వ్యక్తులు బాధితుడిని కత్తితో బెదిరించి నగదు లాక్కెళ్లారు. గ్రిండర్ యాప్ అనేది ఫ్రీగా అందుబాటులో ఉంది. మనీ యాప్ కూడా ఉంది. ఇది యూరప్ యాప్. హోమో సెక్సువల్‌కి అలావాటు పడిన వారు ఈ యాప్ ఉపయోగిస్తున్నారు. ఈ యాప్ ద్వారా కొందరు సెక్సువల్‌గా ఎంజాయ్ చేస్తున్నారు. మరి కొందరు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు.ఆన్‌లైన్ డేటింగ్ యాప్‌లలో పరిచయమైన అపరిచిత వ్యక్తులను గుడ్డిగా నమ్మవద్దని పోలీసులు సూచిస్తున్నారు. వ్యక్తిగత వివరాలు, ప్రైవేట్ ఫొటోలు, వీడియోలని ఎట్టిపరిస్థితుల్లో పరిచితులతో పంచుకోవద్దని వివరించారు. మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

గుడ్ న్యూస్ చెప్పిన జియో.. 2030 నాటికి 6జీ నెట్ వర్క్..!



టెలికాం టెక్నాలజీలో తదుపరి దశకు జియో ప్లాట్‌ఫామ్స్ సన్నద్ధమవుతోంది. 2030 కల్లా 6జీ వాణిజ్యపరంగా ప్రారంభించేందుకు ఆ కంపెనీ సిద్ధమవుతుంది. సొంతంగా కొత్త మార్కెట్లలోకి ప్రవేశించకుండా, భాగస్వామ్యాల ద్వారా తన టెక్నాలజీని అంతర్జాతీయ మార్కెట్లకు తీసుకువెళ్లాలని కూడా ఈ సంస్థ ఆలోచిస్తోంది. జియో ఐపీఓ మీడియా మీట్‌లో జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆకాష్ అంబానీ దీనిపై స్పందించారు. 6జీ ప్రమాణాల అభివృద్ధికి తమ సంస్థ దోహదపడుతోందని, తమ టెక్నాలజీ ప్లాట్‌ఫామ్ భారతదేశంలోనూ, విదేశాలలోనూ అవకాశాలను కల్పిస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు. 6జీ టెక్నాలజీ ఇంకా ప్రామాణీకరణకు ముందు దశలోనే ఉందని, 2029 నాటికి ప్రమాణాలు ఏర్పడే అవకాశం ఉందని అంబానీ అన్నారు. 2030వ దశకం ప్రారంభంలో వాణిజ్యపరమైన విస్తరణలు మొదలవుతాయని అంచనా వేస్తున్నారు. జియో 6జీని ప్రధానంగా ఒక సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్‌గా చూస్తోందని, తన ఎండ్-టు-ఎండ్ టెక్నాలజీ స్టాక్‌లో పెట్టుబడులు కొనసాగిస్తుందని ఆయన వివరించారు. "మాకు, 6జీ ఒక సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్ కాబోతోంది. మేము మా సమగ్రమైన ఎండ్-టు-ఎండ్ టెక్నాలజీ స్టాక్‌లో పెట్టుబడులు కొనసాగిస్తాము" అని అంబానీ పేర్కొన్నారు. ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి, ప్రతి భారతీయుడికి సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడమే జియో విస్తృత లక్ష్యమని ఆయన వివరించారు. రష్యాతో కాళ్లబేరానికి ట్రంప్.. డీజిల్ కొనుగోలుకు అమెరికా సిద్ధమని ప్రకటన.. ఆంక్షలు ఎత్తివేత.. జియో ప్లాట్‌ఫామ్స్ కొత్త మార్కెట్లలోకి నేరుగా ప్రవేశించకుండా స్థానిక సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకోవడం ద్వారా తన అంతర్జాతీయ వ్యాపారాన్ని విస్తరించుకోవాలని చూస్తోంది. తాము ప్రారంభించినది ఒక ప్రత్యేకమైన ప్లాట్‌ఫామ్, కేవలం హార్డ్‌వేర్ టెక్నాలజీ లేదా సాఫ్ట్‌వేర్ లైసెన్స్ అమ్మడం కన్నా, స్థానిక సంస్థలకు మేనేజ్డ్ సర్వీస్ భాగస్వామిగా మారడమే మా వ్యాపార నమూనా అని వివరించారు. కంపెనీ ఇప్పటికే తన ఎండ్-టు-ఎండ్ టెక్నాలజీ స్టాక్‌ను సొంత నెట్‌వర్క్‌పై నిర్వహిస్తోందని, తమ తమ మార్కెట్లలో ఈ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించుకోగల తగిన భాగస్వాములను గుర్తించాలని కోరుకుంటున్నట్లు అంబానీ తెలిపారు.జి తాము కొత్త మార్కెట్లలోకి వెళ్లి ప్రవేశించాల్సిన అవసరం ఉందని నమ్మడం లేదన్నారు. తమ టెక్నాలజీ, ఎండ్-టు-ఎండ్ స్టాక్ ఆ భాగస్వాములకు కొత్త మార్కెట్ అవకాశాలను కల్పిస్తుందని తాము విశ్వసిస్తున్నాని పేర్కొన్నారు. జియో ప్లాట్‌ఫామ్స్‌కు ఉన్న నాలుగు కీలక అవకాశాల రంగాలను అంబానీ వివరించారు. మొబైల్ సేవలు, హోమ్ కనెక్టివిటీ, ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్, దాని ప్రధాన సాంకేతికతల ద్వారా ఆదాయాన్ని సంపాదించడం. కంపెనీ సమగ్ర సాంకేతిక పరిజ్ఞానం, టెక్నాలజీ విలువ గొలుసు అంతటా పాలుపంచుకునే సామర్థ్యాన్ని ఇస్తుందని, తద్వారా దాని ప్రస్తుత టెలికాం వ్యాపారానికి మించి అవకాశాలను సృష్టిస్తుందని ఆయన అన్నారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

డిసెంబరు నాటికి స్మార్ట్‌ఫోన్ల ధరలు 30 శాతం పైకి!

మెమొరీ చిప్‌ల కొరత, ధరల పెరుగుదలే కారణం

ఏఐ డేటా సెంటర్లతో డీరామ్, న్యాండ్‌లకు డిమాండ్

ఉత్పత్తి వ్యయంలో 43 శాతానికి చేరిన మెమొరీ

శాంసంగ్, షావోమిల నుంచి ఇప్పటికే ధరల బాదుడు

రూ.లక్ష దాటనున్న అత్యధిక ఫ్లాగ్‌షిప్ ఫోన్లు



స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో ప్రీమియం ఫ్లాగ్‌షిప్ మోడల్స్ కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులకు భారీ షాక్ తగలనుంది. ఏడాది ముగిసే నాటికి ప్రీమియం ఫ్లాగ్‌షిప్ ఫోన్ల ధరలు 30 శాతానికి పైగా పెరిగి ఒక్కో ఫోన్ ధర రూ.లక్ష దాటే అవకాశం ఉందని మార్కెట్ పరిశోధన సంస్థ 'కౌంటర్‌పాయింట్ రీసెర్చ్' శుక్రవారం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. మెమొరీ చిప్‌ల ధరలు అనూహ్యంగా పెరగడమే ఈ భారీ ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలుస్తోంది.ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డేటా సెంటర్ల నుంచి డీరామ్, న్యాండ్ మెమొరీ చిప్‌లకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఫలితంగా ఫోన్ల తయారీ వ్యయంలో మెమొరీ వాటా 2025 మొదటి త్రైమాసికంలో 13 శాతంగా ఉండగా, 2026 డిసెంబరు నాటికి ఏకంగా 43 శాతానికి చేరుతుందని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ డైరెక్టర్ తరుణ్ పాఠక్ పేర్కొన్నారు. గతంలో భారతదేశంలో రూ.లక్ష ధర పలికే ఫోన్లు చాలా అరుదుగా ఉండేవని, నేడు ఫ్లాగ్‌షిప్ కేటగిరీలో ఈ ధర సర్వసాధారణంగా మారుతోందని నివేదిక స్పష్టం చేసింది.నివేదిక ప్రకారం.. ప్రముఖ బ్రాండ్లలో ఒప్పో ఫ్లాగ్‌షిప్ ఫోన్ల ధరలు గతేడాదితో పోలిస్తే అత్యధికంగా 82 నుంచి 87 శాతం వరకు పెరిగాయి. అల్ట్రా ప్రీమియం విభాగంలో అగ్రస్థానంలో ఉన్న ఐఫోన్ ధరలు 20 నుంచి 22 శాతం వరకు పెరిగాయి. యాపిల్, శాంసంగ్ వంటి దిగ్గజాల ఫ్లాగ్‌షిప్ ఫోన్లు రూ.2 లక్షల మార్కు వైపు పరుగులు తీస్తుండటంతో ఐకూ, గూగుల్ వంటి బ్రాండ్లు పోటీ ధరలతో వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. ఇప్పటికే శాంసంగ్ సంస్థ దీపావళి తర్వాత తన ఫోన్ల ధరలను రూ.2,000 నుంచి రూ.4,000 వరకు పెంచగా, అంతకుముందు గెలాక్సీ ఎస్26 ధరను 17 శాతం పెంచింది. చైనీస్ బ్రాండ్ షావోమి సైతం దీపావళి తర్వాత ఇదే స్థాయిలో ధరలను సవరించింది.

వాహనదారులకు అలర్ట్.. పెట్రోల్‌పై పన్ను పెంపు, డీజిల్‌పై తగ్గింపు

నేటి నుంచి అమల్లోకి..



అంతర్జాతీయ ఇంధన విపణిలో ముడి చమురు ధరల తీవ్ర ఊగిసలాట, ఉద్రిక్తతల నడుమ భారత ప్రభుత్వం చమురు శుద్ధి కర్మాగారాల (రిఫైనరీలు) అదనపు లాభాలపై విధించే విండ్‌ఫాల్ పన్ను రేట్లను సవరించింది. పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై విధిస్తున్న ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకాన్ని భారీగా మారుస్తూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ వెల్లడించిన ఈ కొత్త పన్ను రేట్లు అక్టోబర్ 16, 2026 నుండి తక్షణమే అమల్లోకి వచ్చాయి. ప్రభుత్వం వెలువరించిన నూతన నిబంధనల ప్రకారం.. విదేశాలకు డీజిల్ ఎగుమతి చేసే కంపెనీలపై లీటరుకు రూ. 16గా ఉన్న అదనపు ఎక్సైజ్ సుంకాన్ని సగానికి పైగా తగ్గిస్తూ లీటరుకు రూ. 8.5గా నిర్ణయించారు. ఈ నిర్ణయం ద్వారా భారతీయ చమురు కంపెనీలకు విదేశీ విపణిలో డీజిల్ విక్రయాలపై గణనీయమైన ఊరట లభించనుంది. మరోవైపు పెట్రోల్ ఎగుమతులపై గతంలో లీటరుకు రూ. 0.5గా ఉన్న సుంకాన్ని నాలుగు రెట్లు పెంచి లీటరుకు రూ. 2.5 చేశారు. అయితే విమాన ఇంధనం ఎగుమతులపై విధించే పన్నులో మాత్రం కేంద్రం ఎలాంటి మార్పు చేయలేదు. సాధారణంగా అంతర్జాతీయ మార్కెట్లో గత 15 రోజుల సగటు ముడి చమురు ధరలను, రిఫైనరీల శుద్ధి మార్జిన్లను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ప్రతి పక్షం రోజులకు ఒకసారి ఈ విండ్‌ఫాల్ లాభాల పన్నును సమీక్షిస్తుంది. యుద్ధ భయాలు, అంతర్జాతీయ సరఫరా కొరత లేదా ధరలలో ఆకస్మిక పెరుగుదల వల్ల చమురు ఉత్పత్తిదారులు, రిఫైనరీలు ఆర్జించే అసాధారణ (విండ్‌ఫాల్) లాభాలపై ఈ అదనపు పన్ను విధిస్తారు. వాహనదారులకు బిగ్ షాక్.. పెట్రోల్ బంకుల్లో యూపీఐ బంద్.. ఓన్లీ క్యాష్ అంటున్న యజమానులు.. ఈ పన్ను సవరణల వల్ల సాధారణ ప్రయాణికులకు లేదా దేశీయ వాహనదారులకు ఎలాంటి వ్యత్యాసం ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. దేశీయంగా పంపుల వద్ద విక్రయించే పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరల పై ఉన్న పన్ను నిష్పత్తి యథాతథంగా కొనసాగుతుంది. ఈ నిర్ణయం కేవలం విదేశాలకు ఇంధనాన్ని ఎగుమతి చేసే రిఫైనరీల శుద్ధి మార్జిన్లు, రాబడులను మాత్రమే ప్రభావితం చేస్తుంది. ప్రస్తుతం పశ్చిమ ఆసియాలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చడం, హార్మూజ్ జలసంధి సమీపంలో నౌకల రాకపోకలపై బెదిరింపులు రావడంతో గ్లోబల్ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు వి106 సమీపంలో, యూఎస్ డబ్ల్యూటీఐ క్రూడ్ వి98 వద్ద వర్తకమవుతున్నాయి. చమురు అవసరాల కోసం దిగుమతులపై అధికంగా ఆధారపడే భారత్‌కు అధిక ముడి చమురు ధరలు దేశీయ ద్రవ్యోల్బణం, దిగుమతి బిల్లు, రూపాయి మారకపు విలువపై ఒత్తిడి తెస్తున్నాయి. ఈ సవరణల ద్వారా ఎగుమతి సుంకాల ఆదాయాన్ని సమతుల్యం చేస్తూనే, దేశీయ అవసరాలకు ఇంధన కొరత ఏర్పడకుండా చూడటమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.

సామాన్యుడి బైక్‌పై ధరల భారం

హీరో స్ప్లెండర్ ప్లస్ రేట్లు రూ.3,086 పెంపు

స్ప్లెండర్ ప్లస్ ధరలు రూ. 3,086 వరకు పెంపు

స్పెషల్ ఎడిషన్స్‌లో 3 సరికొత్త కలర్ ఆప్షన్లు

గరిష్ఠంగా స్పెషల్ ఎడిషన్‌పైనే రూ.3,086 పెరుగుదల

బేస్ డ్రమ్, ఐ3ఎస్ వేరియంట్లపై రూ. 1,135 పెంపు

స్ప్లెండర్ ప్లస్ ధర రూ. 1,332 పైకి



భారతదేశంలో 100సీసీ కమ్యూటర్ బైక్‌లలో తిరుగులేని ఆదరణ కలిగిన 'హీరో స్ప్లెండర్ ప్లస్' ధరలను దేశీయ ద్విచక్ర వాహన దిగ్గజం హీరో మోటోకార్ప్ పెంచింది. స్ప్లెండర్ మార్కెట్లోకి వచ్చి 32 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ప్రస్తుతం లభిస్తున్న నాలుగు వేరియంట్లపై గరిష్ఠంగా రూ. 3,086 వరకు ధరలు పెరిగాయి.కంపెనీ గతంలో అందించిన 'బ్లాక్ అండ్ యాక్సెంట్' మోడల్‌ను ఇప్పుడు 'స్పెషల్ ఎడిషన్స్'గా రీబ్రాండ్ చేసింది. ఈ స్పెషల్ ఎడిషన్‌లో మ్యాట్ గ్రే, మ్యాట్ వెర్నియర్ గ్రే, క్యాండీ బ్లేజింగ్ రెడ్ అనే మూడు సరికొత్త రంగులను పరిచయం చేశారు. కాగా ఈ స్పెషల్ ఎడిషన్ వేరియంట్‌పైనే అత్యధికంగా రూ. 3,086 పెరగడంతో దీని ధర రూ. 81,666కు చేరింది. బేస్ డ్రమ్ వేరియంట్, ఐ3ఎస్, 125 మిలియన్ ఎడిషన్లపై రూ. 1,135 చొప్పున ధరలు పెరిగాయి.మరోవైపు సరికొత్త సాంకేతికతతో వచ్చిన 'ఎక్స్‌టెక్ 2.0' వేరియంట్‌లో ఎల్ఈడీ హెడ్‌లైట్, ఇండికేటర్లకు హజార్డ్ లైట్ల ఫీచర్లను జోడించినప్పటికీ, ఇందులో ఫ్రంట్ డిస్క్ బ్రేక్ సదుపాయం ఇవ్వకపోవడం గమనార్హం. ప్రస్తుతం ముందు వైపు డిస్క్ బ్రేక్ సదుపాయం కేవలం సాధారణ ఎక్స్‌టెక్ వేరియంట్‌లో మాత్రమే అందుబాటులో ఉంది (ధర రూ. 85,461). ఫ్లెక్స్-ఇంధన ఇంజిన్‌తో వచ్చిన స్ప్లెండర్ ప్లస్ ఫ్లెక్స్ వేరియంట్ ధర కూడా రూ. 1,332 పెరిగి రూ. 84,042కు చేరింది.

సుప్రీం కోర్టు తీర్పుతో భారీగా పడిపోయిన యెస్ బ్యాంక్ షేర్లు

ఇక కోలుకోవడం కష్టమేనా



యెస్ బ్యాంకు సుప్రీం కోర్టు షాకిచ్చింది. యెస్ బ్యాంక్ చేపట్టిన రూ. 8,415 కోట్ల విలువైన అడిషనల్ టైర్-1 -1) బాండ్ల రద్దును గురువారం కొట్టివేసింది. ఈ పరిణామంతో ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన యెస్ బ్యాంక్ షేర్లు 15% పడిపోయాయి. అక్టోబర్ 15న మధ్యాహ్నం 2:45 గంటల సమయానికి యెస్ బ్యాంక్ షేర్లు 15% క్షీణించి ఒక్కొక్కటి రూ. 18.02 వద్ద ట్రేడవుతున్నాయి. యెస్ బ్యాంక్‌లో దాదాపు 25% వాటాను కలిగి ఉన్న రావీడీజ (సుమిటోమో మిట్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్), సుప్రీంకోర్టు తీర్పు ద్వారా తలెత్తే ఈ ఆర్థిక బాధ్యతను ముందే ఊహించిందో లేదో ప్రస్తుతం స్పష్టత లేదు. గమనించాల్సిన విషయం ఏమిటంటే గత ఏడాది మే నెలలో జపాన్‌కు చెందిన రెండవ అతిపెద్ద ఆర్థిక సంస్థ రావీడీజ, యెస్ బ్యాంక్‌లో 20% వాటాను కొనుగోలు చేయడానికి అంగీకరించింది. ఆ తర్వాత ఆగస్టులో, ఈ వాటాను 24.99% వరకు పెంచుకోవడానికి భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనుమతి ఇచ్చింది. యెస్ బ్యాంక్‌లో రావీడీజ చేసిన మొత్తం పెట్టుబడి దాదాపు రూ. 17,000 కోట్లుగా ఉంది.యెస్ బ్యాంక్ అడ్మినిస్ట్రేటర్ చేపట్టిన -1 బాండ్ల రద్దు చట్టవిరుద్ధమని మరియు ఏకపక్షమని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇది భారత ప్రభుత్వం గెజిట్ ద్వారా ప్రకటించిన 'ఫైనల్ రీకన్‌స్ట్రక్షన్ స్కీమ్' కు విరుద్ధమని కోర్టు స్పష్టం చేసింది. ఈ నిర్ణయం నియంత్రణపరమైన అనిశ్చితిని సృష్టిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది పెట్టుబడిదారుల సెంటిమెంట్‌పై ప్రభావం చూపే అవకాశం ఉందిని అంచనా వేస్తున్నారు. పడిపోయిన నిఫ్టీ స్మాల్ క్యాప్ ఇండెక్స్.. ఇంకా పడుతుందా..! ఏటీ-1 బాండ్లకు మెచ్యూరిటీ తేదీ ఉండదు. ఈ రుణ సాధనాలు అధిక రాబడిని అందిస్తాయి. కానీ అధిక నష్టభయాన్ని కూడా కలిగి ఉంటాయి. మార్చి 2020లో బెయిలౌట్‌లో భాగంగా యెస్ బ్యాంక్ రూ. 8,415 కోట్ల విలువైన ఏటీ-1 బాండ్లను రద్దు చేసింది. అటువంటి నిర్ణయం తీసుకునే అధికారం అడ్మినిస్ట్రేటర్‌కు లేదని పేర్కొంటూ బాండ్లను రద్దు చేయాలన్న యెస్ బ్యాంక్ నిర్ణయాన్ని బాంబే హైకోర్టు 2023 జనవరి 20న కొట్టివేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన యెస్ బ్యాంక్ తుది పునర్నిర్మాణ పథకం పరిధిలోకి ఏటీ-1 బాండ్ల రద్దు రాదని హైకోర్టు తన తీర్పులో పేర్కొంది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టుకు వెళ్లింది యెస్ బ్యాంక్. బాండ్లను రద్దు చేయడాన్ని కొట్టివేస్తూ బాంబే హైకోర్టు 2023లో ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు గురువారం సమర్థించింది. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

భారత మార్కెట్లలోకి విదేశీ పెట్టుబడుల జోరు


ఈ నెలలో ఇప్పటికే రూ.1.11 లక్షల కోట్లు



భారత స్టాక్ మార్కెట్లలోకి విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల (ఎఫ్ఐఐ) నిధుల ప్రవాహం కొనసాగుతోంది. ఈ నవంబర్ నెలలో ఇప్పటివరకు ఎఫ్ఐఐలు ఏకంగా రూ.1,11,950 కోట్ల నికర పెట్టుబడులను కుమ్మరించారు. విదేశీ మూలధనం భారీగా తరలిరావడంతో మార్కెట్ రికవరీ నిలకడగా సాగుతోందని మార్కెట్ విశ్లేషకులు తెలిపారు. మరోవైపు దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు (డీఐఐ) దాదాపు రూ.61,787 కోట్ల మేర నికర విక్రయాలు జరిపారు. డీఐఐల నిరంతర అమ్మకాల తీరును నిశితంగా గమనించాల్సి ఉందని నిపుణులు పేర్కొంటున్నారు.దేశీయ మార్కెట్లకు సంస్థాగత పెట్టుబడులు బలమైన మద్దతుగా నిలుస్తున్నాయి. రూపాయి విలువ నిలకడగా పెరగడం సెంటిమెంట్‌ను బలపరిచింది. బ్రెంట్ ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 90 డాలర్ల దిశగా దిగిరావడం కూడా సానుకూలంగా మారింది. వీటికితోడు విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు మార్కెట్ ర్యాలీకి ఊతమిచ్చాయి. ప్రధానంగా లార్జ్ క్యాప్ షేర్లలో కొనుగోళ్ల జోరు సూచీల వేగాన్ని మరింత పెంచింది. ఆసియా మార్కెట్లలో టెక్ రంగం తీవ్ర నష్టాల్లో కూరుకుపోయింది. అయినప్పటికీ భారత మార్కెట్లు లాభాల్లో ముగియడం విశేషం.విదేశీ మదుపర్లు గ్లోబల్ ఏఐ ట్రేడింగ్ నుంచి బయటకు వస్తూ ప్రైవేట్ బ్యాంకుల వైపు మొగ్గు చూపుతున్నారు. మెరుగైన లిక్విడిటీ, అందుబాటు ధరల్లో ఉండటంతో ప్రైవేట్ బ్యాంకింగ్ రంగం రికార్డు స్థాయి లాభాలను కొనసాగించింది. సాంప్రదాయ ఐటీ సేవలకు విఘాతం కలుగుతుందన్న ఆందోళనలు సద్దుమణగడంతో భారత ఐటీ షేర్లకు మద్దతు లభించింది. బలపడుతున్న డాలర్, యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్ల పెంపు సంకేతాలు, చైనా డిమాండ్‌పై అనిశ్చితి కారణాలతో లోహ రంగం నష్టాల బాట పట్టింది. రాబోయే ద్రవ్యోల్బణం, 2027 నాటి ఫెడ్ విధానాలను బట్టి భవిష్యత్తులో ఎఫ్ఐఐ పెట్టుబడుల్లో కొంత అప్రమత్తత కనిపించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

గుడ్ న్యూస్ చెప్పిన కేంద్రం.. ఏపీలో మరో రెండు కొత్త ఎయిర్ పోర్టులు..!

ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్ వచ్చింది. ఆంధ్రప్రదేశ్ లో మరో రెండు కొత్త ఎయిర్ పోర్టులు నిర్మించనున్నారు. ఈ మేరకు కేంద్రం ఆమోదం ముద్ర వేసింది. వీటి నిర్మాణానికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ నివేదికల తయారీకి కూడా అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకుంది. ఈమేరకు టెండర్లు పిలిచేందుకు రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ (ఏపీఏడీసీ ఎల్) సిద్ధమైనట్లు సమాచారం. ఈ రెండు విమానాశ్రయాల నిర్మాణానికి పౌర విమానయాన శాఖ సైట్ క్లియరెన్స్ సర్టిఫికెట్ సైతం జారీ చేయటంతో.. విమానాశ్రయ నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. కుప్పం, శ్రీకాకుళంలో విమానాశ్రయాల నిర్మాణానికి సివిల్ ఏవియేషన్ శాఖ సైట్ క్లియరెన్స్ సర్టిఫికెట్ జారీ ఇచ్చింది.అదే విధంగా ఈ రెండు విమానాశ్రయాలకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ నివేదికల తయారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో టెండర్లు పిలిచేందుకు రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ(ఏపీఏడీసీఎల్) ఏర్పాట్లు చేస్తోంది. రక్షణ మంత్రిత్వశాఖ, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్స్(డీజీసీఏ), ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ), ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థల మార్గదర్శకాలకు లోబడి అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేసింది. పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ నుంచి ఎన్ఓసీ పొందాలని తేల్చి చెప్పింది. విమానాశ్రయాలను నిర్మించే ప్రదేశాలకు 150 కి.మీ. పరిధిలోని సివిలియన్ ఎయిర్‌పోర్ట లపై థర్డ్ పార్టీ ఇంపాక్ట్ ఎసెస్‌మెంట్ రిపోర్టు అందించాలని గుర్తు చేసింది. రైతులకు గుడ్ న్యూస్.. త్వరలో బ్యాంకు ఖాతాల్లో రూ.6 వేలు జమ..! నెట్ జీరో సాధించటానికి వీలుగా కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు తీసుకునే చర్యలను ఎయిర్‌పోర్టు మాస్టర్ ప్లాన్‌లో చేర్చాలని పేర్కొంది. శ్రీకాకుళం విమానాశ్రయానికి ఈ ఏడాది మే 6న, కుప్పం విమానాశ్రయానికి జూన్ 15న ఏపీఏడీసీఎల్ సైట్ క్లియరెన్స్‌ల కోసం దరఖాస్తు చేశారు. మూడు, నాలుగు నెలల్లోనే అనుమతులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అదే విధంగా కుప్పం లో 1,788 ఎకరాల్లో విమానాశ్రయాన్ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే 1,300 ఎకరాలు సేకరించింది. కుప్పం విమానాశ్రయాన్ని బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంతో బండ్లింగ్ చేయించాలని అధికారులు భావిస్తున్నారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.



మెగాస్టార్ విశ్వంభర.. అదొక్కటే బ్యాలెన్స్..!

మెగాస్టార్ ఫ్యాన్స్ ఎన్నో రోజులుగా ఎదురు చూస్తోన్న చిత్రాల్లో విశ్వంభర ఒకటి. ఇప్పటికే రిలీజ్ కావాల్సినా ఈ సినిమా పలు కారణాలతో వాయిదా పడుతూ వచ్చింది. ఇప్పటికీ ఈ సినిమా రిలీజ్ తేదీని ఇంకా ప్రకటించలేదు మేకర్స్. ఈ చిత్రానికి బింబిసార ఫేమ్ వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నారు. మరోవైపు మెగాస్టార్ అభిమానులు కాకా మూవీ కోసం వెయిట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే విశ్వంభరకు సంబంధించి క్రేజీ టాక్ వినిపిస్తోంది. ఎట్టకేలకు ఈ సినిమా మళ్లీ ట్రాక్‌లోకి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సినిమా ట్రైలర్ కట్ సహా డబ్బింగ్ వర్క్ శరవేగంగా జరుగుతోందని లేటెస్ట్ టాక్. ఇప్పటికే ట్రైలర్ కూడా సిద్ధమైనట్లు సమాచారం. మరోవైపు డబ్బింగ్ పనులు సైతం త్వరగా పూర్తి చేయాలని మేకర్స్ టార్గెట్‌గా పెట్టుకున్నారట. ఇదంతా చూస్తుంటే విశ్వంభర మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుందని అర్థమవుతోంది. అయితే ఈ మూవీ రిలీజ్ తేదీని రివీల్ చేయాల్సి ఉంది. దీనిపై కూడా త్వరలోనే క్లారిటీ వచ్చేలా కనిపిస్తోంది. ఇదంతా చూస్తుంటే విశ్వంభరకు లైన్ క్లియర్ అయినట్లేనని మెగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇక రిలీజ్ తేదీనిఎప్పుడు రివీల్ చేస్తారో తెలియాల్సి ఉంది. కాగా.. ఈ చిత్రంలో త్రిష, ఆషిక రంగనాథ్ హీరోయిన్స్‌గా నటించారు. ఈ మూవీకి కీరవాణి, గౌర హరి సంగీతమదించగా.. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో నిర్మించారు.

తల్లిదండ్రులైన సమంత - రాజ్ నిడిమోరు..

కొడుకుకు 'దేవ్ నిడిమోరు' అని నామకరణం!



టాలీవుడ్ నటి సమంత రూత్ ప్రభు, రాజ్ నిడిమోరు తల్లిదండ్రులయ్యారు. ఈ జంటకు పండంటి మగబిడ్డ జన్మించగా, తమ చిన్నారికి 'దేవ్ నిడిమోరు' అని పేరు పెట్టినట్లు తెలుస్తోంది. ఇంటికి కొత్త సభ్యుడి రాకతో ఇరు కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సంతోషకర విషయాన్ని పంచుకుంటూ సమంత సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ ఫోటోను పోస్ట్ చేసింది. తమ ముద్దుల కొడుకు చిట్టి వేళ్లను పట్టుకుని ఉన్న ఆ చిత్రం నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఇక తల్లిదండ్రులుగా కొత్త బాధ్యతల్లోకి అడుగుపెట్టిన సమంత, రాజ్ నిడిమోరులకు సినీ పరిశ్రమలోని సహచరులు, స్నేహితులు, అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు. చిన్నారి దేవ్ నిడిమోరుకు ఆయురారోగ్యాలు, సకల సంతోషాలు కలగాలంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

అది నాన్న-కూతురు బంధం..

మిస్కిన్ వివాదంపై స్పందించిన కీర్తి సురేష్!



చెన్నైలో జరిగిన 'సత్యవాన్ సావిత్రి' చిత్ర ప్రెస్ కాన్ఫరెన్స్‌లో దర్శకుడు మిస్కిన్ తనను ప్రశంసిస్తూ తొడ భాగం వైపు స్వల్పంగా తాకిన వీడియో వైరల్ అయిన నేపథ్యంలో నటి కీర్తి సురేష్ సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించారు. ఈ వీడియోపై నెట్టింట పలువురు భిన్నంగా వ్యాఖ్యానించగా, ఒక యూజర్ ఆమె అసౌకర్యంగా ఉన్నట్లు కనిపించారని పేర్కొంటూ, సినిమాల్లో సన్నివేశాల కోసం తాకినప్పుడు బయట అలాంటి వాటికి ఎందుకు అంగీకరించరని ప్రశ్నించారు. దీనిపై సోషల్ మీడియా వేదికగా కీర్తి సురేష్ స్పందిస్తూ, తన ముఖంలో అసౌకర్యం ఎక్కడ కనిపించిందని ప్రశ్నించారు. తమ మధ్య తండ్రీకూతుళ్ల తరహా బంధం ఉందని తాము చెప్పిన మాటలు వినిపించలేదా అని నిలదీశారు. ఒకవేళ తాను అసౌకర్యంగా ఉన్నా, సినిమాల్లో తాకుతారు కాబట్టి బయట కూడా అలాగే ఉండాలని చెప్పడం సరికాదని హితవు పలికారు. కొన్ని విషయాలను సరిగ్గా అర్థం చేసుకోవాలని ఆ నెటిజన్‌కి చురకలంటించారు. కీర్తి సురేష్ స్పందన తర్వాత ఆ నెటిజన్ తన పోస్ట్‌ను తొలగించి, తనకు ఎలాంటి చెడు ఉద్దేశం లేదని క్షమాపణ కోరారు. మరోవైపు, ఈ వ్యవహారంలో ఎలాంటి అసౌకర్యం గానీ, దురుద్దేశం గానీ లేదని కీర్తి స్పష్టం చేశారని మరికొందరు నెటిజన్లు కూడా పేర్కొన్నారు.

బాక్సాఫీస్ వద్ద 'ఈఎన్ఈ రిపీట్' దూకుడు.. తొలి రోజే రూ.15 కోట్ల వసూళ్లు!

తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో వచ్చిన 'ఈఎన్ఈ రిపీట్' బాక్సాఫీస్ దగ్గర తొలి రోజే మంచి వసూళ్లను రాబట్టింది. 2018లో వచ్చి కల్ట్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న ఈ నగరానికి ఏమైంది సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం, మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.15.27 కోట్లకు పైగా వసూళ్లు సాధించిందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. అంతేకాకుండా, తొలి రోజే పార్ట్-1 లైఫ్‌టైమ్ కలెక్షన్లను దాటేసిందని చిత్రబృందం తెలిపింది. తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో వివేక్ సాగర్ సంగీతంతో వచ్చిన ఈ సినిమాను ఎస్ ఒరిజినల్స్, రూట్ నోడ్ సినిమా సంస్థలు నిర్మించాయి. విశ్వక్ సేన్, అభినవ్ గోమటం, శ్రీనాథ్ మాగంటి, వెంకటేష్ కాకుమాను, అనీషా అంబ్రోస్, శివాత్మిక రాజశేఖర్ ఈ గ్యాంగ్‌తో కలిసి మరోసారి సందడి చేశారు. మరోవైపు ఈ సినిమా పార్ట్1కి ఉన్న క్రేజ్ వలన ఓవర్సీస్‌లో కూడా దూసుకుపోతుంది.



PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040